మీరు
"బుడుగు"
కొన్నారా?

Regd. No. M 1119

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం 46 సంచిక 155

మంగళవారం 1-9-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

1895 నుంచి
నిర్దుష్టమైన వజ్రముల కొరకు
సురాజ్‌మల్స్
313, ESPLANADE, MADRAS-1

ఈశాన్య సరిహద్దున మరికొన్ని ప్రాంతాల్లో చైనా సేనల ప్రవేశం

దురాక్రమణ కొనసాగుతున్నట్లు షిల్లాంగ్ నుంచి వార్తలు

మెక్‌మాహన్ రేఖకు దాపులో ఉన్న భారత సైనిక కవల స్థావరాలు నష్టం

సరిహద్దుల రక్షణ: సంప్రదింపుల ద్వారా పరిష్కారం ప్రభుత్వ విధానమని నెహ్రూ ప్రకటన

షిల్లాంగ్, ఆగస్టు 31: చైనా సేనలు కొత్తగా ఈశాన్య సరిహద్దుప్రాంతంలోని సియాంగ్, లోహిత్ డివిజన్లలోకి ప్రవేసించినట్లు ఇవ్వాళ ఇక్కడ తెలిసింది.

మెక్‌మాహన్ రేఖకు దాపునగల భారతీయ సరిహద్దు స్థావరాలు కొన్ని ఆ బలగాల అధీనమైనట్లుకూడా తెలిసింది. ఆ స్థావరాలను అస్సామ్ రైఫిల్స్‌కు చెందినవారు రక్షిస్తూ ఉండేవారు.

ఈ కొత్త దురాక్రమణ వార్తలను గురించి వివరించటానికి ఈశాన్య సరిహద్దు ప్రాంత అధికారులు నిరాకరించారు.

లోంగ్జూ స్థావరం పరిస్థితి

న్యూఢిల్లీ, ఆగస్టు 31: మొన్న 26వ తేదీన చైనా బలగాలు చుట్టుముట్టిన లోంగ్జూ స్థావరం ప్రస్తుత పరిస్థితి ఏమిటో స్పష్టంగా లేదని ప్రధాని నెహ్రూ ఇవ్వాళ రాజ్యసభలో అన్నారు. చైనావారి గస్తీదళం ఆ స్థావరాన్ని ఆక్రమించుకొన్నదో లేక ఆ చుట్టు ప్రక్కల వూరికే తిరుగుతున్నదో తెలియ లేదని ఆయన అన్నారు.

26 వ తేదీన ఆ స్థావరంలో వుండిన భారత రక్షక బృందంలో ఇద్దరినుంచి కొంత సమాచారం అందిందనీ, తాము లోంగ్జూనుంచి వచ్చివేస్తూ దారిలో గాలా అనేచోట ఒక స్థావరాన్ని ఏర్పరచుకున్నట్లు వారు తెలిపారని కూడా ప్రధానమంత్రి అన్నారు.

బాంబులు వేయాలని ప్రతికారాలపక్షాల సూచన

యుచెంగ్ నుంచి గార్జోక్‌కు లడాక్‌లోని మన ప్రాంతం మీదుగా చైనావారు వేసిన రోడ్డును, బాంబులు వేసి, ధ్వంసం చేయటం అవసరమేమో అలోచించవలసిందని ప్రతికూల పక్షీయులు ఒకరు చేసిన సూచనను ప్రధాని తిరస్కరించారు. ఇటువంటి విషయాలలో ప్రభుత్వం వ్యవహరించవలసిన తీరు అది కాదని ఆయన అన్నారు. ఆ రోడ్డు వేసిన ప్రాంతం మనదని చెప్పటానికి బలమైన సాక్ష్యాధారాలు మనకు వున్నాయనీ, అయితే, చైనావారు కూడా అది తమ ప్రాంతమని తెలియచేసే పురాతనమైన దేశ పటాలను

(2 వ పేజీ చూడుడు)

రాజధానిలో ఆహారధాన్యాల పంపిణీ

హైదరాబాద్, ఆగస్టు 31: ఆహారధాన్యములను కార్పొరేషన్ ద్వారా పంపిణీ చేయుటకు హైదరాబాద్ మునిసిపలు కార్పొరేషన్ కాంగ్రెసుపార్టీ అంగీకరించారు. ప్రతి మునిసిపలు నియోజకవర్గంలోదు కొంత ఎర్పాటు చేస్తారు.

చైనా దురాక్రమణ: ఐక్య మాక్సిలకాల చర్చ

లండన్, ఆగస్టు 30: భారతదేశంలోకి చైనా సాయుధ బలగాల అతిక్రమణలగురించి అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్, బ్రిటన్ ప్రధాని మాక్మిలన్ చర్చించినట్లు సంగతి సందర్భాలు తెలిసినవారు ఒకరు అన్నారు.

ఐసెన్‌హోవర్, మాక్మిలన్ కొద్దికాలపు అధికార వారసంలో కలుసుకొని మాట్లాడుకొన్నారు.

భారత చైనాదేశాల పరిహద్దున సంభవించిన సంఘటనలు స్థానికంగా అక్కడక్కడ జరిగినట్టివేగాని, నిర్ణీతమైన 'విజృంభణ' స్వభావం కలిగినట్టివి కావని ఇక్కడ భావించబడుతున్నట్లు కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఐసెన్‌హోవర్‌తో వుండే పత్రికా సమాచార ఉద్యోగి ఈ రాత్రి ఇక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, వాషింగ్టన్‌లో విదేశాంగశాఖ వారికి కొంత అసంతృప్తి సమాచారం తెలిసినట్లు తమకు తెలిసిందన్నారు.

అయితే, ఐసెన్‌హోవర్ విజయలక్ష్మీ సమావేశమవటానికి వీలులేదనీ ఆ ఉద్యోగి అన్నారు.

చైనా ప్రభుత్వ కార్యాలయం వద్దకు పూరేగింపు

కలకత్తా, ఆగస్టు 30: 600 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఇవ్వాళ ఇక్కడి చైనా ప్రభుత్వ కార్యాలయం వద్దకు పూరేగింపుగా వెళ్ళారు. 'భారతి భూభాగంపై చైనా సేనల దురాక్రమణకు' నిరసన తెలుపుతూ వీరు ఆ కార్యాలయాధికారికి ఒక జ్ఞాపికనందజేశారు. కాని అప్పుడు అక్కడ ఆ అధికారి లేకపోవటం చేతనూ ఆ మహజరును కార్యాలయం గోడకు అంటించి ఎవరిదారిని వారు వెళ్ళిపోయారు.

భారతదేశంలో బ్రిటిష్ హైకమీషనర్ గా ఉంటున్న శ్రీ మాల్కమ్ మాక్డొనాల్డ్ ఆగస్టు 25 వ తేదీన హైదరాబాదులో ముఖ్యమంత్రి శ్రీ ఎన్. సంజీవరెడ్డిని కలుసుకున్నారు.

రాజధానిలో చక్కెరకరువు

చిల్లరవర్తకులపై సిండికేట్ ఆరోపణ

హైదరాబాద్, ఆగస్టు 30: ఇరుగు పొరుగు రాష్ట్రాలైన మద్రాసు, కేరళ, బొంబాయి, రాష్ట్రాలకు వర్తకులు పంచదారను ఎగుమతిచేస్తూ ఉండటమే హైదరాబాద్, నికింద్రాబాద్ నగరాల్లో పంచదారకు కరవు ఏర్పడినట్లు పరిశీలన వలన తేలుతున్నది. పంచదార ఎద్దడివలన ఈ పైరాష్ట్రాలలో ధర ఎక్కువగా పలుకుతోంది.

దుకాణాల్లో అమ్మకం నిమిత్తం పర్మిట్లు పొందుతూ వున్న నగరంలోని 7 బందల చిల్లరదుకాణదార్లు పైనపంచదార ఎగుమతికిబాధ్యతతీసుకొన్నారు.

రోజువారీ సరఫరాలకు బాధ్యులైన పంచదార సిండికేటులకు ప్రతినిత్యము నిజాం షుగర్ ఫ్యాక్టరీనుండి 6 బందల బస్తాల పంచదార అందుతోంది. ఈ సిండికేటు చిల్లరవర్తకులకు 400 బస్తాలు ఇచ్చి 200 బస్తాలను తమ చౌకధరదుకాణాల పరంగా విక్రయిస్తున్నారు.

పంచదార దొరకక పోవటానికి తమదోషం ఏమీ లేదనీ ఇందుకు కారకులు ఆ 7 బందల చిల్లర వర్తకులలో ఉన్నట్లు సిండికేటు అంటున్నారు. తమ గుదుకాణాల్లో దొంగవ్యాపారం సాగుతున్నట్లు తెలిసిన వారికి బహుమతి ఇవ్వటమేగాక ఫిర్యాదు వచ్చిన దుకాణాన్ని మూసివేస్తామని సిండికేటు సవాలుకూడా చేస్తున్నారు.

సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సమావేశం సెప్టెంబరు 3 వ తేదీ మధ్యాహ్నం 4 గంటలకు కార్పొరేషన్ మందిరంవద్ద జరుగుతుంది.

కోనసీమ చుట్టూ గోదావరివరద

అనేక గ్రామాల ముంపు: ఏటి గట్లపై 10 వేలమంది కాలక్షేపం

ముంగండ, ఆగస్టు 29: కోనసీమ చుట్టూ గోదావరి వరదనీరు నిలచినది. మూడువైపుల నది, ఒకవైపు సముద్రం. గన్నవరం అక్విడక్టువద్ద 23 అడుగుల నీరు ఉంది.

యేటి ఒడ్డు గ్రామాలైన లక్ష్మీపాలెం, గోపాలపురం, గంటి, గంటి పెదపూడి, చెల్లంపూడి, ఊడుమూడి, వానపల్లి గ్రామాల ప్రజలు రాత్రిం బవళ్ళు యేటిగట్లకు కాపలా కాస్తున్నారు.

లంకల గన్నవరం, ఏనుగపల్లి, ముంజవరం, పైకొత్తపల్లి, అప్పనపల్లి, ఖతార్లంక, గాజులగుంట, జొన్నల్లంక గ్రామాలు నరదనీటిలో మునిగినవి.

చిర్రావానిలంక, బలరామదులంక, పెదపూడి నడిపూడి మ్యాలంక, నడిగాడి పుచ్చలలంక, అయోధ్యలంక, కనకాలంక పలమయమైనవి.

పశువులతో ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుతున్నారు.

మండి ఈనెల 27 వ తేదీన విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు కిందటి రాత్రి ఇక్కడివచ్చి చూచి వెళ్ళారు.

రాజమండ్రికి ప్రమాదంలేదు

రాజమండ్రి, ఆగస్టు 29: ధవళేశ్వరం ఆనకట్టపై గోదావరిలో 14.2 అడుగుల నీరు ఉన్నది; రాజమండ్రి రైలువంతెన వద్ద 59.5 అడుగుల నీరు ఉన్నది. 1958 వరదలలో ధవళేశ్వరం ఆనకట్టపై 19.5 అడుగుల నీరు వచ్చినది. ఇప్పటికే వరద వల్ల నగరానికి ప్రమాదమేమీ లేదని అధికారులు చెబుతున్నారు. అధికారులనూ అనధికారులను సబ్ కలెక్టరు నటరాజన్ నిన్న సమావేశపరచి గోదావరి గట్లకు అవసరమైనచోట్ల చేయవలసిన యేర్పాట్ల సంగతి ఆలోచించారు. (స్వ. వి.)

ఎర్రకాలవ వరద

తాడేపల్లిగూడెం, ఆగస్టు 30: ఎర్రకాలవకు విపరీతంగా వరద వచ్చింది. మార్గంపల్లి, నందమూరు, జగన్నాథపురం మొదలైన గ్రామాలలో పంటచేలు జలమయమైనవి. పల్లపు ప్రాంతాలలోని ఇండ్లూ, హరిజనవాడలూ మునిగినవి.

కొల్లేటి ముంపునీరు తోకలపల్లి, పైనేపల్లి మొదలైన గ్రామాలలో ప్రవేశించింది. ఇండ్లను ఖాళీచేసి సురక్షిత ప్రాంతాలకు వెళుతున్నారు.

పోలవరంలో వరద బీభత్సం

పోలవరం, ఆగస్టు 29: పోలవరంలో పల్లపుప్రాంతాలన్నీ గోదావరి వరద నీటిలో మునిగినవి. ప్రజలు వరద మధ్యలో ఉన్నారు. కొత్తగానిర్మించిన కాలనీ, హైస్కూలు, జగన్నాథపురం ప్రాంతమంతా వరద నీటిలో ఉన్నది. కరకట్టకు అవతలి ప్రజలలో నిప్రజలు గోదావరి వరదకంటే కొట్టాడ కాలవ, కొండ వాగుల వరదవల్ల ఎక్కువ ఇబ్బందిపడుతున్నారు. కనుక గోదావరి ప్రమాదాన్ని నివారించేందుకు రింగ్ బండ్ నిర్మించవలసినదిగా ప్రభుత్వానికి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శేషవరపు సత్యనారాయణరావు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సంగతిని ఏలూరులో ఉన్న ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డికి, పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుకూ, తాలూకా కాంగ్రెసు అధ్యక్షు కార్యవర్గాలూ, పంచాయతీ అధ్యక్షుడూ, ఇంకొంతమంది ఈనెల 27 వ తేదీన విజ్ఞప్తి చేశారు.

జిల్లా కలెక్టరు కిందటి రాత్రి ఇక్కడివచ్చి చూచి వెళ్ళారు.

ప్రచ్ఛన్న యుద్ధానికిస్వస్తి: క్రుష్చేవ్ కృతనిశ్చయం

వాషింగ్టన్ కర్తవ్యంపై రష్యాప్రధాని వ్యాఖ్య: తన అమెరికాయాత్ర ఉద్దేశ్యాల వివరణ

మాస్కో, ఆగస్టు 30: సోవియెట్ ప్రధాని శ్రీ క్రుష్చేవ్ నేడు వెస్టెట్ స్కాయాలో ప్రసంగిస్తూ అమెరికాకు తాను సదాశయాలతోను, అంతర్జాతీయరంగంలో ఉద్రిక్తతను తగ్గించి, శాంతిని పెంపొందించేందుకై శక్తికొలది కృషిచేయాలనే సదా కాంక్షతోను వెడుతున్నానని స్పష్టంచేసినట్లు సోవియెట్ వార్తాసంస్థ "టాస్" నేటిరాత్రి ప్రకటించింది.

నిర్మూలనకు దోహదమిచ్చే చర్యలను తీసుకోడానికిమేము కృతనిశ్చయులమై వున్నాము. అమెరికా ప్రభుత్వంకూడా ఇదే ఆశయాలను పొందివుండగలదని ఆశిస్తున్నాము" అని కూడా శ్రీ క్రుష్చేవ్ చెప్పినారట.

రష్యా, అమెరికాలమధ్య సత్సంబంధాలు పరిల్లడం ఉభయదేశాల ప్రజలకేకాక ప్రపంచ ప్రజలకు పయితం కేనుకరమన్న విషయాన్ని విజ్ఞులకిల ప్రతిఒక్కరూ గుర్తించి వున్నారని కూడా సోవియెట్ ప్రధాని వాక్రుచ్చినట్లు "టాస్" తెలియజేసింది.

ప్రస్తుత అంతర్జాతీయపరిస్థితి గురించి శ్రీ క్రుష్చేవ్ ప్రస్తావించి ప్రపంచంలో శాంతిరక్షణకు అది అనుకూలంగానే వున్నదన్నారు.

అడినోవర్ లేఖ

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ డాక్టర్ అడినోవర్ ఇటీవల తనకు వ్రాసిన జవాబుపై సోవియెట్ ప్రధాని వ్యాఖ్యానిస్తూ మొదట అది బాగానే వున్నట్లు తోచిందన్నారు. అయితే లోతులు తరచిచూడగా డాక్టర్ అడినోవర్ చాలా పంయమనం చూపి వ్రాసినట్లనిపించిందని ఆయన లేఖ తీసుకు, ఫెడరల్ జర్మన్ రిపబ్లిక్ ప్రభుత్వం లోగడ వ్రాసిన లేఖల సరళికి చాలా వ్యత్యాసం కనిపించిందని చెప్పారు.

శ్రీ క్రుష్చేవ్ యింకా యిలా ఉద్ఘాటించినట్లు "టాస్" ప్రకటించింది.

"రష్యా, పశ్చిమ జర్మనీలమధ్య సహకార సద్భావాలు పెంపొందడానికిగాను ముఖ్యసమస్యలపై ఒకరి కొకరు మరింతగా అర్థం చేసుకోడానికి ప్రయత్నించాలనే ఆకాంక్షను డాక్టర్ అడినోవర్ వ్యక్తంచేసి వున్నారు.

"మాటలు చేతలైతే రష్యా, పశ్చిమ జర్మనీలమధ్య విభేదాలను అధిగమించగలమని తద్వారా అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తతను తగ్గించగలమని భావించవచ్చు.

తల్లిని కాపాడేందుకు తనయుడి ప్రాణత్యాగం

హైదరాబాద్, ఆగస్టు 31: నగరంలోని పాత ఊళ్ళో కాలిబండ ఆనే క్రిక్కిరిసిన ప్రాంతంనుండి తల్లిప్రాణాలను కాపాడేనిమిత్తం ఒక విద్యార్థి ప్రాణత్యాగంచేసిన విషాద సంఘటన తెలియవచ్చింది.

అతి వృష్టి ఫలితముగా ఈయువకుడు నుకలు ఉంటున్న ఇంటి కప్పు ఇటుకలు కూలటం మొదలయింది. తన తల్లి ప్రమాదంలో ఇరుకున్న విషయం గమనించి పరుగెత్తుకువెళ్ళి ఆమెను రక్షించాడు కాని ఇంటిలో అతనిపైన గోడ ఇట్లు కూలిపడింది. అప్పుడు ఇరుగు పొరుగువారు పోలీసులు వచ్చి నుకలను తప్పనుండి బయటకు తీసి ఆస్పత్రికి చేర్చారు. కాని అక్కడ ఆయువకుడు చనిపోయాడు.

నలుగురిలోకి వెళ్లినప్పుడు...

...ఆమె జెహాంగీర్ వకీల్ మిల్స్ 'రెస్ట్ ప్రింట్' బట్టతో కట్టిన రవిక తొడుగుకొని ఆకర్షణీయముగా కనబడుతుంది. ఈ బట్టలు ఆహ్లాదకరమైన రంగులు మరియు డిజైనులు వెలిసిపోవని. ఎన్నో సార్లు ఉతికినా కూడ ఆమె రవికలు క్రొత్తవాటివలె మెరుగులువదలకుండా ప్రకాశవంతముగా ఉంటాయని ఆమెకు తెలియును.

జెహాంగీర్ వకీల్ మిల్స్
అహ్మదాబాద్

JVM. 59.1. GL. EVEREST

మా సంఘ రజతోత్సవ సందర్భమున
ఆంధ్ర ప్రదేశ్‌లోని వస్త్రవ్యాపారు లందరికిని
మా శుభాకాంక్షలందజేయుచున్నాము
మా ఆహ్వానము అంగుకొని విచ్చేసి రజతోత్సవమును జయప్రద మొనర్చిన సోదరులకు మా కృతజ్ఞతాభి వందనములు.
ది క్లాత్ మర్చంట్స్ అసోసియేషన్, (Regd)
ఫోన్: 192. విజయవాడ
N. V. K. R. Advtg.

సమస్త జనుల తోడ్పాటుతో
ఆనందసుధ
15 రోజులకు 8 పి. రు. 3/-

బాధపడు సహోదరీ మణులకు బుద్ధిమతి
స్త్రీల తనందానికి
స్త్రీసుధ
వెలకు 1 రుపాయి రు. 4/-

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి & సన్సు,
రాజమండ్రి
అన్ని మందుల షాపులలోను లభించును.

ప్రసిద్ధ ఆలయాలన్నిటికి పెద్దరోడ్లతో సంబంధం

హైదరాబాద్, ఆగస్టు 31: రాష్ట్రంలోని ప్రసిద్ధ దేవాలయములను పెద్దరోడ్లతో కలుపుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన పథక మొకదానిని తయారుచేస్తున్నారు.

ధర్మదాయాల మంత్రి శ్రీ అనగాని భీమశంకరరావు ఇవ్వాళ ఈ సంగతి వెల్లడించి ముంగు కొనిహాసి, తిరుపతి, సింహాచలం, శ్రీశైలం, భద్రాచలం; కనకదుర్గ గుడులను పెద్దరోడ్లకు కలుపుతూ రోడ్లను నిర్మిస్తారని చెప్పారు.

గోదావరి, కృష్ణమీద వంతెనల నిర్మాణం పూర్తియయిపుడు ఎక్కడా ఆటంకాలు లేకుండా రాష్ట్రంలోని యాత్రాస్థలము లన్నింటికీ రాకపోకల సౌకర్యాలు ఏర్పడగలవని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన దేవాలయాల పరిశీలన సంఘంవారు పని ప్రారంభించి చురుకుగా సాగిస్తున్నారు రాష్ట్రంలోని కొన్ని ముఖ్య దేవాలయాలను పరిశీలించి నివేదిక అందచేయవలసిందిగా ఆంధ్రప్రదేశ్ పురాతత్త్వ వస్తుశాఖ డైరెక్టరుడా॥పి. శ్రీనివాసాచారినినియోగించినట్లు తెలుస్తున్నది. విజయవరం కాలంనాటి దేవాలయాలను నిజాం కాళాశాల చరిత్ర ఆచార్యులు శ్రీ యం. రామారావు, కళింగ దేవాలయములను డాక్టరు ఆర్. సుబ్బారావు పరిశీలించి నివేదికలను సమర్పిస్తారు.

దేవాలయాలకు సంబంధించిన చారిత్రక విశేషాలను శ్రీ సోమశేఖర శర్మగారు తీయారు చేస్తున్నారు. దేవాలయములలోని శిల్పకళాలను, నృత్యభంగిమలను, ఆరాధనకు వానికిగల సంబంధాలను శ్రీ నటరాజ రామకృష్ణ శోధిస్తారు.

దేవాలయములలో ఆగమములకు సంబంధించి దేవతాయాల కమీషనర్ శ్రీ పైడి లక్ష్మయ్య అధ్యక్షుడుగా ఒక ఉపసంఘం కూడా ఏర్పడింది.

జమ్మూ రఘునాథ్ ఆలయంలో చోరి

లక్షలు విలువచేసే నగల అపహరణ

జమ్మూ, ఆగస్టు 30: ఈ పట్టణంలోని రఘునాథుని ఆలయంలో నిన్న రాత్రి దొంగలుపడి కొన్ని లక్షల రూపాయిలు విలువచేసే ఆభరణాలను అపహరించారు.

ఈ ఆలయాన్ని సుమారు 100 సంవత్సరాల క్రితం శ్రీ॥ శ్రీ॥ మహారాజా రణవీర్ సింగ్ నిర్మించారు. ఈ తరహాలోని పెద్ద దేవాలయాలలో ఇదొకటి.

అపహరింపబడిన నగలకోసం పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు.

గంటల పంచాంగం

విరోధినామ సం॥ శ్రావణ బ॥ త్రయోదశి 1959 సం॥ సెప్టెంబరు 1 మంగళవారం మం॥ త్రయోదశి 8-59 ఆర్ద్ర రా 1-59 వర్జ్యం 14-58 ల 16-15 కు.

బహుళ పాడ్యమి సెప్టెంబరు 2 బుధవారం లు॥ పాడ్యమి 8.28 మఘ రా 1-47 వర్జ్యం 13-53 ల 15-28 కు.

ఆంధ్రపత్రిక

మరువలేయని మువంలందిన
సరవరి యప్రియమ తన మనసందున రగుదా
వౌ సులకు నవి పీయుషనికి
పరాయణము పరమదర పరమల కెల్లన
(మహాభారతము)

విరోధినామ సం॥ శ్రావణ బ॥ త్రయోదశి

మంగళ వారం

వరదల నివారణ

ఆహారధాన్యాల విషయంలో దేశం స్వయంసమృద్ధం కావాలంటే కొత్త ప్రాజెక్టులు కట్టడం, కొత్త భూములు సాగులోకి తీసుకురావడం ఎంత ముఖ్యమో వున్న ఆయకట్టుక్రింద పంటలు వరదలవల్ల నష్టపడకుండా చూసుకోవడంకూడా అంతే ముఖ్యం. ఎందుచేతనంటే వరదలు వస్తే పంటలు నష్టపడి ధాన్యోత్పత్తి దెబ్బతినడం మాట అలా వుండగా, గ్రామాలకు, నదులగట్లకు, కాల్వలకు, రోడ్లకు, వంతెనలకు ప్రమాదాలు ఏర్పడి వాటిలో కొన్ని పూర్తిగా నష్టపడడంవల్ల అయ్యే ఖర్చు అపరిమితంగా వుంటుంది. ప్రభుత్వంవారికి వీటిని బాగుచేయించడానికి, దెబ్బతిన్న రైతులకు శిస్తు రెమిషన్ ఇవ్వడానికి అయ్యే ఖర్చు కూడా లెక్కవేసుకుంటే ఇది ఋణగ్రస్తుడికి చక్రవడ్డీ బాధకన్నా అధికమైన బాధగా పరిణమిస్తుంది.

మన రాష్ట్రంలో 1952నుంచి వరదల చరిత్ర ఎలా వున్నదీ గమనిస్తే పరిస్థితులు ఎంత విపరీతంగా పరిణమించినవో బోధపడుతుంది. 1952 లో కృష్ణకు వరదలు, 1953 లో గోదావరి వరదలు, 1956 లో కృష్ణకు, గోదావరికి వరదలు-ఆ తర్వాత అధికవర్షాలవల్ల నెల్లూరు ప్రాంతం అంతా మునక; 1958 లో కడప, కర్నూలు, చిత్తూరుజిల్లాలలో చెరువులకు దెబ్బ; అదే సంవత్సరంలో విశాఖపట్నం శ్రీకాకుళంజిల్లాలలో వరదలు; అంతకుముందు తెలంగాణాలో చెరువులకు గండ్లు; ఇప్పుడు తిరిగి గోదావరికి వరద; ఇక పశ్చిమ గోదావరిజిల్లాలో వాగులు, ఏస్లూపొంగడంఊళ్ళకు ఊళ్ళను నాశనం చెయ్యడం కృష్ణాజిల్లాలో బుడమేటివరదలు-ఇవన్నీ వర్షతరంగంగా జరుగుతూ వున్న దెంగతులే. ఈ వరదల వల్ల మన రాష్ట్రం తరుగు రాష్ట్రం కాబోవడం లేదనిము ఖ్యమంత్రి సంతృప్తి చెందవచ్చు; కాని ప్రజాసుకనిగోసస్టం, ఏర్పడే బాధలు అపారమైన సమయంలో అనుమానం లేదు. పైగా ఆహార ధాన్యాల ధరలు పెరుగడానికి కూడా వరదలు ఒక కారణం కాగలవనే విషయం మరువకూడదు.

రాష్ట్రంలో వరద నివారణ కోసం ప్రభుత్వం శ్రద్ధ వహించి పనిచేయడంలేదని అనలేము. కాని జరుగుతున్నపని ఈ వరదలవల్ల ఏర్పడుతున్న ఒడిదుడుకులను సక్కబెట్టడానికి ఎంత మేరకు సహాయపడుతున్నదో ఇదగీంచవలసి వుంది. ప్రతి ఏడాదీ వరదలు వస్తున్నందువల్ల రైతులకు సాలీనా తగిలే దెబ్బ విషయం అలావుండగా ప్రభుత్వం ఖర్చులు కూడా అధికం కానడం జరుగుతున్నది. అదిగాక ఈ వరదనిరోధంకోసం వేసుకున్న కార్యక్రమాలు జరగవలసినంత చురుకుగా జరగడంలేదు. ద్వితీయ ప్రణాళిక కాలంలో వరదనివారణ కార్యక్రమాలకు దాదాపు 27 కోట్ల రూపాయల పైచిలుకు ఖర్చుపెట్టి 38 పథకాలు అమలు జరపాలనుకున్నారు; అందులో 17 పథకాలకు పనికూడా ప్రారంభించారు. ఇందుకుగాను 185 లక్షల 78 వేల రూపాయలు ఖర్చు పెడదామనుకున్నారుగాని అంతా ఖర్చు కాలేదు. 1959 మార్చినాటికి 80 లక్షం 45 వేల రూపాయలు మాత్రమే ఖర్చయిందంటే రాష్ట్రంలో వరదనివారణకుగాను జరగవలసిన కృషి ఎలావున్నదీ గ్రహించవచ్చు.

ఈ కార్యక్రమాల నిర్వహణకు కేంద్రప్రభుత్వం 3 కోట్ల రూపాయలు ముందు మంజూరుచేసి, తరువాత దానిని సగానికి తగ్గించిందని వాదించినందువల్ల వరదలు రావడం మానుకోవు. ఇంగుకు వేరే మార్గాంతరాలు ఏవైనా వున్నవేమో ఆలోచించాలి. ఏలూరు సభలో శ్రీ గాదిరాజు జగన్నాథరాజు సూచించినట్లు ప్రజల దగ్గర అప్పుతీసుకొని ఆ పనులు నిర్వహించవచ్చు. అంతేకాని వరద నివారణ పనులుకోసం కొత్త పన్నులు విధిస్తామని అధికారులు అన్నా, అందుకు తాము సిద్ధమేనని ప్రజాప్రతినిధులు అన్నా అవి ఆర్థికస్థితిని తెలిసి అనే మాటలుగా కన్పించవు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అప్పుడే ఒకసారో అరసారో భూమిశిస్తు పెంచారు; నీటితీరువ పెంచారు; పాత ఇనాం భూములను శేరీ భూములుగా మార్చి వాటిమీద రైత్వారీ పన్నులు, తీరువలు వసూలు చేస్తున్నారు. ఇవిగాక అటు కేంద్రం ఇటు రాష్ట్రం విధిస్తున్న అన్నిరకాల పరోక్షసుంకాలను భరిస్తున్న వారిలోను భరించవలసినవారిలోను అధికసంఖ్యాకులు రైతులే. ప్రణాళికా సంఘం కూడా ఈ విషయం అంతగా గమనిస్తున్నట్లు కన్పించదు.

ఇంతకీ వరదనివారణకు ఇకనైనా తీవ్రమైన కృషి జరగవలసివున్నది. ప్రభుత్వం ఖర్చుల్లో ఉత్పత్తికి దోహదమివ్వని ఖర్చులు చాలా వుంటున్నవి; వాటిని తగ్గించుకొని ఆ మొత్తాలను ఈ పనుల నిర్వహణంకోసం వినియోగించడం మంచిది. అవసరమైతే ఇందుకు ప్రత్యేకంగా రైతుల దగ్గరే అప్పు తీసుకోవచ్చు. ఆహారధాన్యాలబాధ విధిస్తున్న అమ్మకంపన్ను మొదలైనవాటి ద్వారా వస్తున్న మొత్తాలలో కొంత భాగాన్ని ఇందుకు కేటాయించవచ్చు. అంతేగాని అసలే అప్పులతో పన్నులతో అణగారిపోతున్న రైతుపై ఈ కొత్త పన్నువేసి ఇంకా అణగద్రొక్కడం భావ్యంకాదు; యోగ్యమూకాదు.

1957-58 లో 14 విచారణ సంఘాలు

భారత ప్రభుత్వానికి రు 2230 వేల ఖర్చు

న్యూఢిల్లీ, ఆగస్టు 29: భారత ప్రభుత్వం, 1957-58 లో 14 విచారణ సంఘాలను నియమించిందనీ, వీటిక్రింద దాదాపు రు. 2230 వేలు ఖర్చు అయిందనీ నేడిక్కడ విడుదల అయిన అధికార ప్రకటనలబట్టి తెలుస్తున్నది.

రైల్వే, విమాన ప్రమాదాలను దర్యాప్తు చేయటానికి నియమించబడిన విచారణ సంఘాలను యిందులో చేర్చలేదు.

చైనా అతిక్రమణ చర్యలపట్ల భారతకమ్యూనిస్టుపార్టీ ఆలజడి

సరిహద్దు వివాదాలను చర్చలద్వారా తెల్పుకోవాలని జాతీయమండలి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 30: సరిహద్దు సమస్యకు సంబంధించిన సర్వ వివాదాలనూ పరస్పరం చర్చలద్వారా ఫైసలా చేసుకోవటానికి భారత, చైనా ప్రభుత్వాలు సంటనే చర్యలు తీసుకోవలసినదని సిపిఐ పార్టీ జాతీయ మండలికూడా అలజడి పడుతున్నదనీ, మన దేశపు భూభాగం చెక్కు చెదరకుండా కాపాడుకోని తీరాలనే విషయంలో రెండు అభిప్రాయాలంటూ వుండజాలవనీ ఆ ప్రకటనలో వుంది.

పంచశీల ప్రకారం ఒండొరుల భూభాగాలు చెక్కు చెదరకుండా వుంచేటట్లు మాటాడానికి చైనా భారతదేశాలు పరస్పరం ఒడబడి వున్నాయనీ, అయితే దురదృష్టవశాత్తూ భారతదేశపు ఉత్తర సరిహద్దులో చాలా భాగం స్పష్టంగా నిర్ణయించబడలేదనీ, పైగా, ఈ విషయంలో స్వతంత్ర భారతదేశానికి చైనా రిపబ్లిక్ కిలాంఘన యుత్తమైన ఒప్పందం ఏమీ లేకపోవటంవల్ల అపార్థాలకు, గందరగోళానికి సావకాశం కలుగుతున్నదనీ, ఈ పరిస్థితులలోనే ఇటీవలి సంఘటనలు జరిగినవనీ, శాంతి, స్వేచ్ఛలకు శత్రువులైన వారు వీటిని అవకాశంగా తీసుకొని ఈ రెండు దేశాల మధ్యగల స్నేహాన్ని చెడగొట్టటానికి ప్రయత్నిస్తున్నారనీ, భారత చైనా దేశాల స్నేహం పట్టణాలలోనే కాక ఇటువంటి సంఘటనలు జరగనివ్వరాదనీ ఆ ప్రకటనలో వుంది.

చైనా సేనలను ఖాళీ చేయించాలి

ప్రజాసోషలిస్టుల తీర్మానం

న్యూఢిల్లీ ఆగస్టు 30: చైనా సేనలు మన దేశంలో ఆక్రమించిన ప్రాంతాలను ఖాళీచేసి వెళ్లిపోయేటందుకు వలసిన దృఢమైన చర్యలు తీసుకోవాలని ప్రజా సోషలిస్టుపార్టీ కార్యవర్గం ప్రభుత్వాన్ని కోరింది.

దేశ సరిహద్దులను, సిక్కిం భూటాన్ల సరిహద్దులను సంరక్షించితీరు తాము అని ప్రధాని నెహ్రూ ప్రకటించినందుకు ఈపార్టీ కార్యవర్గం హర్షం ప్రకటించింది.

చైనా సేనలు మన సరిహద్దులను ఉల్లంఘించటం, మనకొక కొత్తముప్పు కొత్త సవాల్ వంటిదనీ, దేశరక్షణకు ప్రజా సోషలిస్టుపార్టీ ఎంతటి త్యాగానికైనా వెనుదీయదని ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

భారతదేశం తన సరిహద్దులను రక్షించుకోవటం ద్వారా తనసేకాక, ఆగ్నేయాసియా దేశాలన్నిటి స్వాతంత్ర్యాన్ని, సర్వతంత్రతా స్వతంత్రాలను కూడా రక్షించినదవుతుందనీ, భారతప్రజల నిబ్బరాన్ని చెడగొడితే ఆసియాలను తేలికగా లొంగదీయవచ్చునని చైనా వుద్దేశమనీ, కనుక భారతదేశం ఈ సంగతి సందర్భాలను ఇతరులకు స్పష్టంగా తెలియచేసి, వాటితో సన్నిహిత సంబంధ బాంధవ్యాలు ఏర్పరుచుకోవాలనీ ఆ తీర్మానంలో కోరారు.

రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి ప్రకటన

కలకత్తా ఆగస్టు 30: భారత రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ తిడీజ్ కుమార్ చౌదరి, భారతదేశం పట్ల చైనా దురాక్రమణ చర్యలు తమ పార్టీని చాలా కలవరపెట్టాయనీ, దేశ సంరక్షణకై తాము దేశభక్తు లందరితోనూ, ప్రభుత్వంతోనూ బుజంకలిపి నిలుస్తారనీ ఒక ప్రకటన చేశారు.

బర్మా పత్రికల వ్యాఖ్యలు

రంగూన్, ఆగస్టు 30: చైనా సేనలు భారతదేశంలో ప్రవేశించి, కొల్పులు జరిపి, కొన్ని ప్రదేశాలను ఆక్రమించుకోవటాన్ని ఇక్కడిపత్రికలు తీవ్రంగా విమర్శించాయి.

'నేవన్' అనే ప్రముఖ దినపత్రిక 'అసందిగ్ధమైన దురాక్రమణ' అనే శీర్షికక్రింద సంపాదకీయ వ్యాసం ప్రచురించి, బలగంతో భారతి భూభాగంలో ప్రవేశించి, భారత రక్షక బృందాలను సరిమార్చి, భారతదేశానికి చెందినట్లు స్పష్టంగా తెలిసిన దానిని పట్టుకొనటం వంటి క్రమించరాని దురాక్రమణ చర్యను చైనా ఎట్లా జరిపిందో మానవమాత్రులకు అర్థంకావటం లేదన్నది.

'న్యూ టైమ్స్ ఆఫ్ బర్మా' అనే పత్రిక భారతదేశం కమ్యూనిస్టు చైనాకూ పాశ్చాత్యరాజ్య కూటమికీ మధ్య 'మధ్యవర్తి' గా ఉంటూవచ్చిందనీ, టిబెట్టు సంఘటనలవల్లనూ, తాజాగా తెలిసిన సరిహద్దు సంఘర్షణలవల్లనూ ఇప్పుడు భారతదేశం ఆ పాత్ర వహించటానికి తీవ్ర విమతి పేర్చడుతున్నదనీ వ్రాసింది.

చాలా పత్రికలు ఇటువంటి సరిహద్దు సంఘటనలు జరిగినందుకు విచారం వెల్లడించి ఈ సమస్య శాంతియుతంగా పరిష్కారం కావాలనే ఆశను వెల్లడించాయి.

సభలు-సమావేశాలు

హైదరాబాద్, ఆగస్టు 31: పీల్ఖానా కళ్యాణపరమేశ్వరి దేవస్థానంలో సెప్టెంబరు ఒకటవ తేదీ రాత్రి 7 గంటలనుంచి శ్రీ పాలపర్తి రామమూర్తి గాత్రకచేరి జరుగుతుంది. శ్రీ వారణాసి సుబ్రహ్మణ్యశాస్త్రి మృదంగం, శ్రీ వారణాసి అనురిశ్వరశాస్త్రి, కంజిరం, శ్రీ నోరి శ్రీనివాసులు వాయులీలం వాయిస్తారు.

* * *

శ్రీ కృష్ణసేవరాయాంధ్ర భాషా నిలయం 58 వ వార్షికోత్సవం సెప్టెంబరు 1 టవ తేదీ సాయంత్రం 6 గంటలకు సుల్తాన్ బజార్, గ్రంథాలయంవద్ద జరుగుతుంది. కార్యక్రమంలో ఉపన్యాసాలు, మాయాస్వరం (ప్రసాద్ గార్) శ్రీమతి సుస్వర భానుమతిచే గాత్ర సంగీతం వున్నాయి.

పోలీసుల కర్తవ్యం

ప్రధాన న్యాయమూర్తి రాజమన్నార్ హితవు

మద్రాస్, ఆగస్టు 31: పోలీసు శిక్షణార్థి కోత్సవముల సందర్భమున నగర పోలీసులు సినిమాకళాకారులు సహకారంతో 'మా మిత్రులు' అనే ఒక వార్తాచిత్రమును తయారుచేసి దానిని నిన్న ఈదయం ముందుగా పత్రికా ప్రతినిధులకు పురప్రముఖులకు చూపించారు.

ఈ చిత్రప్రదర్శనమును ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. వి. రాజమన్నారు ప్రారంభించారు. అనంతరం వారు 'మద్రాసు పోలీసు చరిత్ర' అనే ప్రచురణనుకూడా విడుదల చేశారు. ఉత్సవమునకు ఆంతరంగిక శాఖ మంత్రి శ్రీ యం. భక్తవత్సలం అధ్యక్షత వహించారు.

బాలల థియేటర్ వద్ద ప్రదర్శించిన ఈ చిత్రం పాడవు 3050 అడుగులు వుంది. ఇందులో శివాజీ గణేశన్, తంగవేలు, సంధ్రబాబు, రాజేంద్రన్, బాలయ్య, రాజగోపాల్, పద్మిని, రాగిణి, యం. యన్. రాజం, సరోజాదేవి, దేవి, శ్రీరంజని మొదలైనవారు 25 మంది నినిమా నటులు పాల్గొన్నారు.

డెప్యూటీ పోలీసు ఇన్స్పెక్టరు జనరలు శ్రీ పి. కుప్పుస్వామి ప్రేక్షకులకు స్వాగతం చెప్పారు.

ప్రధాన న్యాయమూర్తి శ్రీ రాజమన్నారు తమఉపన్యాసంలో పోలీసు, న్యాయశాఖలకు గల సన్నిహిత సంబంధాలను వివరించారు.

'మద్రాసు పోలీసు చరిత్ర'ను విడుదలచేసి దానిరచయిత డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ కె. జి. నారాయణస్వామిని ప్రధానన్యాయమూర్తి అభినందించారు.

మంత్రి ఆతిదువాతి కళాకారులకు 'సావెనీర్లు'ను అందజేశారు.

ఈ చిత్రమునకు కథను రచించిన డెప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్) శ్రీ పరమసుదరు వందనము లర్పించారు.

ఈ వార్షికోత్సవముల సందర్భమున దక్షిణభారతి కళాకారుల సంఘం మద్రాసు పోలీసుకు ఒక పెద్దషీల్డును బహూకరించారు.

రాష్ట్రగవర్నరు శ్రీ మేధీ ఈ షీల్డును ఆవిష్కరించి మద్రాసు పోలీసుతరఫున మంత్రి భక్తవత్సలంగారికిఅందజేశారు.

బొంబాయిముఖ్యమంత్రిసభలో అల్లరి; జనంపై లాఠీచార్జి

డజనుమందికిరాళ్లదెబ్బలు:విదర్భఉద్యమ కార్యదర్శిసహా 8 మంది అరెస్టు

వాగపూర్, ఆగస్టు 30: ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవన్ ఈ వేళ సాయంత్రం ఈ నగరంలోని ఇత్వారీ బజారులో నూతన మార్కెట్ భవనానికి ప్రారంభోత్సవం జరిపి, ఉపన్యసిస్తూ ఉండగా సభలో గల్లంతు జరిగింది. ఈ సందర్భంలో జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎస్. ఎన్. లిమాయేతో సహా సుమారు 12 మందికి రాళ్లదెబ్బలు తగిలాయి.

గాయపడిన వారిలో ఇద్దరికి బలమైన దెబ్బలు తగిలాయి.

ముఖ్యమంత్రి ఉపన్యాసం ప్రారంభించగానే, సభకు హాజరైన వారిలో కొందరు పోలీసు బందోబస్తును నిర్లక్ష్యంచేసి, విదర్భ ఉద్యమ నినాదాలు చేస్తూ వేదికవద్దకు త్రోసుకువచ్చారు. పోలీసులు, వారిని వెనకకు నెట్టాలని ప్రయత్నించినా ప్రయోజనం లేకపోయింది. వెంటవెంటనే వేదికమీదకు రాళ్ళుపడ్డాయి. ఆ సమయానికిఅక్కడ ఉన్న పోలీసు డెప్యూటీ ఇన్స్పెక్టరు జనరలు శ్రీ నారాయణదాసు లాఠీలు ప్రయోగించవలసిందిగా పోలీసులకు ఉత్తరువులు జారీచేశారు. 15 నిమిషాలలో జనం తొలగిపోయారు.

ఈలోగా ముఖ్యమంత్రి శ్రీ చవన్ తమ ఉపన్యాసం విరమించి వేదికకు పక్కనవున్న ద్వారగుండా భవనం వదలి వెళ్ళిపోయారు. రాత్రి 8 గంటల నుంచి ఆ ప్రాంతంలో మూడు గంటల పాటు 144 సెక్షన్ అమలుచేశారు. ఈ ఉత్తరువులను ధిక్కరించినందుకు పోలీసులు ఎనిమిదిమందిని అరెస్టుచేశారు. అరెస్టు అయినవారిలో నాగ-విదర్భ ఆందోళన సమితి కార్యదర్శి శ్రీ టి. జి. దేశముఖ్ కూడా ఉన్నారు.

శ్రీ చవన్ సభకు వచ్చేముందు దాదాపు 20 వేలమంది నల్లజండాలు పట్టుకుని మూడు ఫర్లాంగుల రోడ్డు పొడవునా నిలుచున్నారు.

ఈ సంఘటన జరిగిన 25 నిమిషాలకు ముఖ్యమంత్రి, కొందరు ప్రముఖ కాంగ్రెసు వాదులు, నగరపాలక సంఘాధ్యక్షుడు వేదికకు ప్రక్కన ఉన్న ద్వారంగుండా నిష్క్రమించి రాజ భవనానికు వెళ్లిపోయారు. శ్రీ చవన్ ఇంకా మార్కెట్ భవనం విడిచి వెళ్ళలేదనే భ్రమతో జనం అక్కడే ఉన్నారు. సరిగ్గా 7-30 లకు ముఖ్యమంత్రి వెళ్ళిపోయారని తెలిసి ఎక్కడి వారు అక్కడకు తరలిపోయారు.

గాయపడిన వారిలో శ్రీ లిమాయే, మరో ఐదుగురు మేయో ఆస్పత్రిలో చికిత్సపొంది ఇళ్లకు వెళ్ళారు. ఇద్దరు మాత్రం ఆస్పత్రిలో చేరారు.

విదర్భ ఉద్యమం: డా॥ అనే ప్రకటన

ప్రత్యేక విదర్భ రాష్ట్రంకోసం ఉద్యమం ప్రారంభమైనదని, ఏకభాషా రాష్ట్రంగా ఏర్పడనున్న బొంబాయి రాష్ట్రంలో తమ ప్రాంతాన్ని కలిపితే విదర్భ ప్రజలు సహించరనీ పార్లమెంటు సభ్యుడు డా॥ ఎం. ఎస్. అనే ఈ వేళ ఇక్కడ అన్నారు.

నాగ-విదర్భ ఆందోళన సమితి అధ్యక్షుడు ఏర్పాటైన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ డా॥ అనే ఈ హెచ్చరిక చేశారు. "విదర్భలో ఉన్న 80 లక్షల మంది ప్రజలను ఇతర ప్రాంతాల నాయకులు పశువులను, గొర్రెలను మాచినట్లు మాడటం సాగిరాదు. ఆందోళన ఇప్పటికి ఒక రూపం ధరించింది. పోరాటంలో మనకు గెలుపు తప్పదు." అని ఆయన అన్నారు.

శ్రీ బిజ్ లాల్ బియాని కూడా ప్రసంగించారు. ప్రత్యేక విదర్భ రాష్ట్రం కావాలని ప్రజలు కోరటంలేదనే వారు, ఆ ప్రాంతంలో ప్రజాభిప్రాయం సేకరించాలని ఆయన సవాలు చేశారు.

వారికొన్ని ప్రాంతాల్లో చైనాసేనల ప్రవేశం

(1 వ పేజీ తరువాయి)

చూపించారనీ, ఇటువంటి సందర్భాలలో పరస్పరం కలసి చర్చించి నిర్ణయాలకు రావటమే మంచిదనీ, అసలేమీ చేయకుండా కయ్యానికి కాలు దువ్వరాదని ప్రధాని అన్నారు.

ప్రభుత్వ వివరణం: నెహ్రూ ప్రకటన

భారత భూభాగంలోకి చైనా బలగాల ప్రవేశంవంటి పరిణామాలు అతిక్రమణలను నిరోధించటానికి ప్రభుత్వం ఏమి చేస్తున్నదో చెబుతారా అని పలువురు సభ్యులు ఆదుర్దాగా అడగగా ప్రధాని ఇట్లా జవాబు చెప్పారు: చైనికంగానీ, అంతరాలలోగానీ తీసుకొంటున్న చర్యలను గురించి చెప్పటం సాధ్యం కాదు. 2 వేల మైళ్ళ పొడవునున్న సరిహద్దున అటువంటి అతిక్రమణలను నిరోధించటం సాధ్యంకాదు. కాని అట్టి అతిక్రమణలను తిరగగొట్టటానికి, లేదా మన రక్షణ ఏర్పాట్లను బలంచేయటము మొదలైనవి చేయటానికి కొన్ని చర్యలు తీసుకోవటం సాధ్యమే.

మన సరిహద్దులను రక్షించుకోవటం, రక్షణలను బలంచేసుకోవటం మన విధే. అయితే వున్నట్టుండి యుద్ధం వచ్చినట్లుగా కేకలుపెట్టి, కుమ్ములాటని హంగామాచేయటం పెద్దకేళాల విషయంలో సాధారణంగా జరగదు. నిగ్రహం చూపాలి. సర్వులద్వారా వ్యవహారాలు పరిష్కరించుకోవటానికి ప్రయత్నించాలి. మీరు కోరు వచ్చినప్పుడు ఎదుర్కొనవలసిందే. ఎందుచేతనంటే ఎంతో ఎత్తైన కొండలమీద ఎక్కడో ఒకటి రెండు మైళ్ళ ప్రదేశం వారికి చెందినా, మనవి చెందినా చైనావాకిగానీ, భారతదేశానికిగానీ అదంత పెద్ద విషయంకాదు. కాని ఒక ఒప్పందాన్ని భగ్నంచేయటం, లేదా కయ్యానికి కాలుదువ్వే ధోరణి అవలంబించటం పెద్ద విషయాలు. అంగుచేత ఇటువంటి విషయాలు వచ్చినప్పుడు మనం రెండు పద్ధతులూ అవలంబించాలి. పరిస్థితులను కాపాడుకోవటమూ, సంప్రతింపుల ద్వారా వ్యవహారాలను పరిష్కరించుకోవటమూ.

ప్రత్యేకించి అక్కడ ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో ఈ సమయంలో చైనా కయ్యానికి కాలుదువ్వే వైఖరి అవలంబించటానికి కారణాలేమిటో చెప్పటానికి వీలవుతుందా అని దివాన్ చమన్‌లాల్ అడిగారు.

ప్రధాని ఇట్లా జవాబు చెప్పారు: అది పూహించవలసినదేనని వేరే చెప్పనక్కరలేదు. ముందు అసలు పరిస్థితిని స్పష్టంగా తెలుసుకోవాలి. లడాక్‌లో ఈశాన్య ప్రాంతాన రోడ్డు వేశారంటున్నారు. మన ఈశాన్య సరిహద్దు ప్రాంతంలో పరిస్థితికేదానికీ లేడవుంది. ఈశాన్యసరిహద్దు ప్రాంతంలోనిమన సరిహద్దులన్నీ మెక్‌మాహన్ రేఖ అనేదాంట్లో భాగాలు. మనంఆ రేఖను ఆమోదించామంటే బర్మా దగ్గరనుంచి ఎంతో దూరం వున్న ఆ హద్దును మనం ఆమోదించామన్నమాట. ఇది లడాక్ సరిహద్దుకు వర్తించదు. ఇన్ని సంవత్సరాలూ లడాక్ జమ్ము కాశ్మీర్ సంస్థానంలోవుంది. అక్కడ ఏమిజరుగుతున్నదో మొన్న మొన్నటి వరకూ ఎవ్వరూ ఎరుగరు. నూరేండ్ల క్రితం కొందరు బ్రిటిష్ ఉద్యోగులు అక్కడకువెళ్లి ఒక గీతగీసి ఇది సరిహద్దు అన్నారు. కాని చైనా దానిని ఆమోదించలేదు. అది చర్చించి ఆలోచించవలసిన విషయం.

మెక్‌మాహన్ రేఖ విషయం వేరు. ఇక్కడ జరిగింది దురాక్రమణేనని వేదనిస్పందేమాం. వారు ఎందుకు ఆ పని చేశారో నేను వూహించి చెప్పలేను.

శ్రీమతి యశోదారెడ్డి: సరిహద్దున జరిగినది ఏదైనప్పటికీ అపార్థంవల్ల జరిగినదేగాని, అమిత్రవర్తనకాదని కమ్యూనిస్టుపార్టీ ప్రకటించింది. దానికేమంటారు?

అధ్యక్షుడు తర్వాతి అంశానికివెళ్ళిపోయినందున ఈ ప్రశ్నకు ప్రత్యుత్తరం రాలేదు.

ఈ ప్రశ్నోత్తరాలకుముందు ప్రధాన మంత్రి భారతి భూభాగంలోకి చైనా బలగాలు ప్రవేశించరించి గత వారం లోక్ సభకు తెలిపిన వివరాలను ఈ సభ వారికి తెలిపారు.

తమ సరిహద్దు కాపలా భటులు ఆత్మరక్షణకోసమే ఎగురు కొల్పులు జరిపారని చైనా ప్రభుత్వం పంపిన పత్రంలో ఒక భారతీయుని కళేబరం వారికి దొరికిపట్టుకూడా వున్నదని ప్రధాని చెప్పారు.

దానిమీదట అస్సాం రైఫిల్స్‌కు చెందినవారు కొందరు మృతి చెందిన వార్త నిజమేనా అని ఒకరు అడిగారు. ఆ విషయం ఏమీ తెలియదనీ, మొత్తం మీద ఈశాన్యసరిహద్దు ప్రాంతంనుంచి సమాచారం త్వరగా అందుతుందనీ, ఆ వార్త అబద్ధమై వుంటుందనుకొంటానని ప్రధాని అన్నారు.

ప్రధాని సంరక్షణ, సంప్రతింపుల విధానం గురించి మాట్లాడినమీదట శ్రీ హెచ్. పి. సక్సేనా ఈ అకారణ అతిక్రమణలు మిత్రవిరోధంటారా అని వ్యంగ్య ధోరణిలో అడిగారు.

శ్రీ నెహ్రూ: కనపడుతున్నదాన్ని బట్టి అవి అంత మిత్రభావంతో జరిగినవి కానవిస్తుంది. (నవ్వు).

చైనా ప్రభుత్వంకూడా ఒక ఆక్షేపపత్రం పంపిందనీ, అందులో భారత సాయుధసైనికులు మైజుసీకు దక్షిణాన తమ భూభాగంలోకి ప్రవేశించి, తమ రక్షకదళాలపై కొల్పులు జరిపారనీ, అందుచేత ఆత్మరక్షణకోసం తమ భటులు ఎదురు కొల్పుల జరిపారని తెల్పబడిందనీ తెలిపారు.

టిబెట్ సమస్యపై సమితికి విన్నవం

దలైలామా నిర్ణయం: ఇతర రాజ్యాల సహకారానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఆగస్టు 30: టిబెట్ సమస్య గురించి ఐక్యరాజ్యసమితికి నివేదించడానికై తాను నిర్ణయించినట్లు దలైలామా నేడు ప్రకటించారు.

టిబెట్‌లో పరిస్థితి మరీమరీ అధ్వాన్నమౌతున్నందువల్ల నేడు, తన ప్రజల బాధలు వ్యథలు వర్ణనాతీతమై పోతున్నందువల్ల నేడు ఈ విషయాలను ఐక్యరాజ్యసమితి నిర్ణయానికి పెట్టడం తప్ప మార్గాంతరమేమీ లేదనే అభిప్రాయాన్నికూడా ఆయన వెలిబుచ్చారు.

దలైలామా సంతకం చేసిన ప్రకటనను ఒక ప్రత్యేక వార్తాహరుడు ఢిల్లీకి తీసుకొనివచ్చాడు. ఆ ప్రకటనను గల కవరును దేశ విదేశ విలేకరుల సమక్షంలో విప్పారు.

దలైలామా తన ప్రకటనలో ఇంకా యిలా పేర్కొన్నారు:

"టిబెట్‌లో పరిస్థితులు నానాటికి దిగనాసిల్లుతున్నందువల్ల నా ప్రజల కష్టనిష్ఠురాలను ప్రపంచానికి తెల్పడం నిమిత్తం గత జూన్ 20 వ తేదీన నేను మానం విధిగా విరమించవలసి వచ్చింది.

టిబెట్ సమస్యను స్వయంగానూ, శాంతిపూర్వకంగానూ పరిష్కరించడానికి నేను, నా ప్రభుత్వము పూర్తిగా సిద్ధపడి ఉన్నట్లుకూడా అప్పుడు నేను విశదంచేసి వున్నాము. అప్పటినుంచి టిబెట్‌లో పరిస్థితి మరింత అధ్వాన్నమైంది. నా ప్రజలు చెప్పలేనికొన్ని బాధలకు, వ్యథలకు లోనవుతున్నారు. శాంతిధర్మాలకై నేను చేసిన విజ్ఞప్తి పెడచెవిని పెట్టారు.

"ఈ పరిస్థితులలో ప్రపంచశాంతి ప్రియరాజ్యాల తీర్పుకై ఐక్యరాజ్యసమితిని, అర్థించటంతప్ప నాకు వేరే గత్యంతరం కన్పించడంలేదు. మా స్వాతంత్ర్యోద్యమాన్ని, ధర్మపోరాటాన్ని పూర్తిగా బలపరచవలసిందని ప్రపంచ నాగరిక రాజ్యాలకు ఇదే సందర్భంలో విజ్ఞప్తి చేస్తున్నాను.

ఐక్యరాజ్యసమితి వర్గాల వ్యాఖ్య

న్యూయార్క్, ఆగస్టు 30: టిబెట్ సమస్యగురించి ఐక్యరాజ్య సమితికి నివేదించడానికై దలైలామా చేసుకొన్న నిర్ణయం సందర్భంలో ఆయన వద్దనుంచి యింతవరకు తమకెట్టి వర్తమానంరాలేదని సమితి అధికారులు నేడు తెలియజేశారు.

ఐక్యరాజ్యసమితి ఇది మిత్రమైన చర్యతీసుకోవాలని దలైలామా కోరుతున్నారో లేక సమితిలో ఎవరో టిబెట్ గురించి ప్రస్తావించడానికి వీలుగా ఆయన ఒకప్రకటన చెయ్యదలచినారో స్పష్టంకావడంలేదని వారు వ్యాఖ్యానించారుకూడా.

ప్రవాసంలోవున్న టిబెట్ ప్రజల "దేవతాచక్రవర్తి" శ్రీ దలైలామా హోదాకుసంబంధించిన వ్యాయశాస్త్ర అంశాలు కూడా స్పష్టంగా లేవని ఒక అధికారిఅన్నారు. టిబెట్ గురించి సమితిలో ప్రతిపాదన చెయ్యవలసినవారు వేరేవున్నారని ఆయనపేర్కొన్నారు కూడా.

సమితిప్రధాన కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్ ప్రస్తుతం దక్షిణ అమెరికాలో పర్యటిస్తున్నారు. సమితి ఉన్నతాధికారుల అభిప్రాయం తెలుసుకోడానికి కూడా ఇంతవరకువలను పడలేదు.

త్వరలో భద్రతా మండలి సమావేశం

ఐక్యరాజ్య సమితి కార్యాలయం (న్యూయార్క్) ఆగస్టు 31: టిబెట్ సమస్యగురించి ఐక్యరాజ్య సమితికి నివేదించదలచానని దలైలామా నిన్న ప్రకటించిన ఫలితంగా టిబెట్ పరిస్థితిపై చర్చించేందుకై భద్రతా సంఘ సమావేశం ఏర్పాటు చేయబడే అవకాశం కలదని రాజకీయ పరిశీలకులు నేడిక్కడ భావిస్తున్నారు.

ఐక్యరాజ్య సమితిలో సభ్యత్వంకలు 82 రాజ్యాలలోను ఏడి టిబెట్ సమస్య సమితిలో ప్రస్తావించే ఉద్దేశం యింతవారకు ప్రకటించి ఉండలేదు.

సమితిలో టిబెట్‌కు సభ్యత్వంతా సంగువల్ల భద్రతా సంఘ

గండంచెక్కల చోరీ

జహీరాబాద్‌లో దొంగల ముఠా నిర్బంధం

హైదరాబాద్, ఆగస్టు 26: 20 బస్తాల గంధం చెక్కలను దొంగతనంగా తీసుకొనిపోతున్న ఒక ముఠాను జహీరాబాద్ సంతలో అటవీశాఖాధికారులు గత శుక్రవారంనాడు అడ్డగించి నిర్బంధంలోకి తీసుకొన్నట్లు పత్రికల్లో వార్త చెండ. గంధం చెక్కల విలువ నాలుగువేల రూపాయలు వుంటుంది.

గంధం చెక్కలు తరిమాడ అపహరించబడుతున్నట్లు అటవీ శాఖాధికారులు శాంతికాలంగా పరిశీలనం చేయుచున్నది. అంతేగ వారు ముఖ్యప్రదేశాలలో తమ కాపలా వుంచగా శుక్రవారం నాడు దొంగల ముఠా పట్టుబడింది. అధికారులు యింకా దర్యాప్తు సాగిస్తున్నారు.

అడవి వేటం అస్మృతమం

నోటీసు

జయపూరు డివిజన్

1959 ఆగస్టు 7వ తేదీగల ఒరిస్సా గజెట్‌లో ప్రకటించిన ప్రకారము ఒక యేడాదికి గాక, మూడు (3) యేండ్లు శుక్రపర్యంతం నుభద్ధతిపై కరక, ఉపనిక, తాండ (మైరాబలము) ఫలసాయం 1959 సెప్టెంబరు 14,15, తేదీలలో విక్రయింపబడును కోరాపుట్ జిల్లాలో గనుక మైరాబలం ఫ్యాక్టరీ పెట్టియెడల, యిజారాదారు ఫైఫలసాయం ఆ ఫ్యాక్టరీకి విక్రయించవలెను.

శశిభూషణ్ దాస్
డిస్ట్రిక్టు ఫారెస్టు ఆఫీసరు,
జయపూరు డివిజన్ జయపూరు,
కోరాపుట్ డిస్ట్రిక్టు.

ఓరుగల్లు అటవికశాఖ

వేలం ప్రకటన

దీని మూలముగా సమస్త జనులకు తెలియపరచటము యేమన, డివిజన్ వరంగల్ అటవిశాఖ పరిధిగల్లుయొక్క యీ క్రింద జతపరుచబడిన వివరముల, 8 చెదురు కూపులు తేది 4 సెప్టెంబర్ 1959 రోజు 11 గంటలకు ఓరుగల్లు డివిజన్ అటవిశాఖ కార్యాలయములో వేలము ద్వారా విక్రయింపబడును:—

1. చిట్టిపాయల (ఉత్తర)
2. ,, (దక్షిణం)
3. బొండాలి దక్షిణం
4. ,, ఉత్తరం
5. ముదుమోకాల్ గుట్ట
6. చింతగూడ ఉత్తరం
7. ,, దక్షిణం
8. ,, పడమర
9. 12 బండ్లపాయ్యిలకట్ట
10. 2200 వాపాలు

వి. సీతారామశాస్త్రి
ఓరుగల్లు అటవిశాఖ కార్యాలయ అధికారి.

ఆంధ్ర విశ్వవిద్యాలయంలో కెమికల్ ఇంజనీరింగ్ భవనం

డాక్టరు గోపాలరెడ్డిచే శంకుస్థాపన

విశాఖపట్టణం, ఆగస్టు 29: ఒకదాని తరువాత మరొకటిగా అమలుజరుగుతున్న ప్రణాళికల ద్వారా అనేక అవకాశాలు, ప్రయోజనాలూ ఈ ప్రాంత విద్యార్థులకు కలవని ఆంధ్ర విశ్వవిద్యాలయ ఆవరణలో కెమికల్ ఇంజనీరింగ్ టెక్నాలజీ భవనానికి శంకుస్థాపన చేస్తూ, కేంద్రప్రభుత్వ ఆదాయం, పారిశ్రామికాభివృద్ధి మంత్రి డాక్టరు కె. వి. గోపాలరెడ్డి నిన్న అన్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షులు డాక్టరు పి. ఎస్. కృష్ణస్వామయ్యరు చెప్పి, ఈ విశ్వవిద్యాలయంలో సాంకేతిక శిక్షణ తరగతుల చరిత్రను వివరించారు. ఇంకా ఇట్లా అన్నారు "ఏక్కార పరిశ్రమకు రక్షణ ఏర్పాటు చేసేంతవరకు ప్రభుత్వం ఇచ్చిన ఎనా కారంతో 1933 లో "సుగర్ టెక్నాలజీ" నిపుణభారతంలోకల్లా మొట్టమొదటిసారిగా ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యేర్పాటు చేశారు. దేశంలోకల్లా ఇక్కడ ఈ శిక్షణ బాగా జరుగుతున్నది."

ఆ తరువాత సుగర్ టెక్నాలజీలో కలిపివేసిన అనేక శిక్షణ తరగతుల సంగతిని డాక్టరు కృష్ణస్వామి చెప్పి, యూనివర్సిటీ ప్రారంభించినంతో ఇంకా బాగా వీటిని నిర్వహించ అవకాశం నిర్వహుతుందని ఆశిస్తున్నామన్నారు. మెరీన్ (సముద్రయాన సంబంధించిన), ఇంజనీరింగ్ తరగతులుకూడా త్వరలో ప్రారంభమవుతవని అనుకొంటున్నామన్నారు. టెక్నాలజీలో తరగతులనూ, ఇంజనీరింగ్ తరగతులనూ ఏకీకరణం చేసి, ఎమ్.ఎస్ సి. డి.ఎస్ సి., డిప్లొమా తరగతులను ప్రారంభించే సంగతి విశ్వవిద్యాలయాల ధనసహాయ సంఘం ఇచ్చే ధనసహాయంమీద ఆధారపడి ఉంటుందన్నారు. ఈ భవనానికి రు 11 లక్షలు అవుతుందని అంచనా. 71,000 రూపాయలు అనుకులలో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆచార్యుడు డాక్టరు గోపాలరెడ్డి సంతోషం ప్రకటించారు. ఈ విశ్వవిద్యాలయం ఈ పాఠ్యాంశాలు దూరదృష్టితో చేసిన యేర్పాట్లే ఈ అభివృద్ధికి తోడ్పడినవన్నారు. ఇంకా ఇట్లా చెప్పారు: "అంతేకాకుండా దేశంలోని విద్యాకేంద్రాలలో విశాఖపట్టణం సంగతి చెప్పలేకుండా ఉన్న రోజులలో దూరదృష్టితో ఆంధ్ర వైద్యశాస్త్రశాలను రాజా రామనారాయణగారు ఇక్కడ ఏర్పాటు చేయడంతో విశాఖపట్టణానికి విద్యా విషయకంగా ప్రాముఖ్యం వచ్చింది. వారి తరువాత ఈ విశ్వవిద్యాలయం అభ్యున్నతికి డాక్టరు కట్టమంచి రామలింగారెడ్డి అవిశ్రాంతి చేశారు."

"ఇదివరకటి రోజులలో కాశీ, అలిఘర్, ఢిల్లీ విశ్వవిద్యాలయాల విషయంలో తప్ప మిగతా విశ్వవిద్యాలయాల అభివృద్ధి విషయంలో కేంద్రప్రభుత్వం అంతగా శ్రద్ధ తీసుకోలేదు. ఆ రోజులలో విద్య అనేది రాష్ట్రాలకు సంబంధించిన వ్యవహారం. విశ్వవిద్యాలయాలను ప్రారంభించడమూ, నడపడమూ ప్రభుత్వాలకు సంబంధించినవి. ఈ రోజులలో విద్యాభివృద్ధి విషయంలో ప్రధాని శ్రీ నెహ్రూగారు ఎక్కువ శ్రద్ధ. భారీ ఎత్తున అనేక కార్యక్రమాలను ప్రారంభింపజేశారు. విశ్వవిద్యాలయాలకు ఆర్థికంగా సహాయపడేందుకు ధనసహాయ సంఘం ఏర్పాటైంది. సాంకేతిక విద్యాభివృద్ధికి రెండో పథకంలో 21 కేంద్రాలలో లాబొరేటరీలను ప్రధాని శ్రీ నెహ్రూగారు ఏర్పాటు చేయించారు. అయితే వీటి ఏర్పాటులో శ్రీ భట్నాగర్ కృషికూడా ఉన్నదనుకోండి."

పత్రికల వంటివాటికి స్వస్తి చెప్పి, గురువులలో నిముక్తులైనందుకు విద్యార్థులను డాక్టరు గోపాలరెడ్డి అభినందించారు. తరువాత పదకొండు సంవత్సరాల వయస్సు పిల్లలందరికీ విధిగా విద్య నేర్పించేందుకు రు 360 కోట్లు అవుతుందనీ - సెకండరీ విద్యవంటి వాటికి ఇంకా ఎక్కువ ఖర్చవుతుందనీ అన్నారు. వెనకటి యువకుల అభ్యున్నతికి అనుగుణమైన పథకాలను అనుసరించేందుకు విదేశాల నుంచి భారతదేశం అనేక రూపాలలో సబ్సిడీ అస్తుగా తెప్పిస్తోందనీ, వాటన్నిటినీ సక్రమంగా వెల్లించి గౌరవ ప్రతిష్ఠలను నిలబెట్టకోవలసి వుందనీ ఆశిస్తున్నానని అన్నారు. విదేశాలనుంచి కూడా విద్యార్థులు వచ్చేటంతగా మన విశ్వవిద్యాలయాలు అభివృద్ధి చెందటం అవసరమన్నారు.

యూనివర్సిటీ కాలేజీ ప్రధానాధ్యాపకుడు ఆచార్య పి. మహాదేవన్ వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

కాకతీయుల నాటి బంగారు నాణెములు!

ఇల్లందు, ఆగస్టు 21: కాకతీయుల కాలం నాటి 86 బంగారు నాణెములు కన్నాయగూడెం శివారు సత్యనారాయణపురం వద్ద దొరికాయి. రైతులు పరిశుభ్రం పెట్టబోతుండగా త్రవ్వుతుండగా ఒక చిన్న మట్టికుండలో ఇవి వున్నవట! ఈ నాణెములపై రుద్రమదేవి బొమ్మ వున్నది. ఇవి క్రీ. శ. 1200 నాటివి. వీటిని రెవెన్యూ ఇన్‌స్పెక్టరు శ్రీ డి. సుబ్బారావు స్వాధీనపరచుకున్నారు. (ఎ. వి.)

'యనమదుర్రు' ఇంకో అడుగు పొంగితే భీమవరానికి ముప్పు

అహోరాత్రాలు కట్టకు కాపలా

భీమవరం, ఆగస్టు 29:— యనమదుర్రు మురుగు కాలవకు వేగంగా వరద వస్తోంది. నిన్న సాయంకాలం 12.4 అడుగుల నీరున్నది. అంటే జూలై 24 వ తేదీ రాత్రి ఈ కాలవకువచ్చిన వరదకంటే యిప్పుడు నాలుగు అంగుళాలు ఎక్కువ వరదవచ్చినది. ఇంకొక అడుగునీళ్లు వస్తే భీమవరం పట్టణానికి చాలా ప్రమాదం.

యనమదుర్రు మురుగుకాలవ నీటి మట్టం ఇంకా ఎంతో అవకాశం ఉన్నదని పబ్లిక్ వర్క్స్ శాఖనుంచి వచ్చిన సమాచారంగా వే కాలవ కట్టకు కాపలా కాయడం అవసరమని టముకు ద్వారా పట్టణంలోని పౌరులకు రెవెన్యూ అధికారులు తెలియజేశారు. గత రాత్రి పౌరులందరూ నిద్రలేకుండా కట్టకు కాపలా కాశారు.

పబ్లిక్ వర్క్స్ శాఖ ఉద్యోగులూ, పురపాలక సంఘం కమీషనరూ, ఇంజనీరూ, ఆరోగ్యశాఖ ఉద్యోగులూ పురపాలక సంఘ సిబ్బందులలో ఈ కాలవ కట్టలు బలహీనంగా ఉన్నచోట్ల రాత్రి అంతా కాపలా కాచారు. రెవెన్యూ శాఖ ఉద్యోగులలో కొందరు యనమదుర్రు మురుగు కాలవ కట్ట బలహీనంగా ఉన్నచోట్లకు కాపలాకు వెళ్ళారు. పట్టణంలోని పౌరుల్ని వార్డులలో ఈ కాలవ నీటిమట్టం చేరువలోని రోడ్లపైకి వచ్చినదీ, ప్రారామాపురం, కాళేజీ, టౌన్ స్టాండ్ ప్రాంతాలలో కాలవ నీటిమట్టం చేరువలోని రోడ్లపైకి వచ్చినదీ. పోలీసులుకూడా కట్టకు కాపలా కాస్తున్నారు ఏలూరు తిగువరి ప్రాంతాలనుంచి ప్రత్యేక ఎస్. సి. సి. దళాలను కాపలాకు పిలిపిస్తున్నారు. (స్వ. వి.)

అమలాపురంలో వీరచక్కెర రు 2-40

అమలాపురం, ఆగస్టు 21: అమలాపురంలో 110 తూముల వీరచక్కెర రు 2-40 అమ్ముడవుతున్నారు. అదేమీ ఫుష్కలంగా దొరకడంలేదు. ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నది. (స్వ. వి.)

అన్న సమస్యలపైన ఐక్యరాష్ట్రాల ఏకీభావం

బ్రిటిష్ ప్రతినిధి హోప్ వివరణ

లండన్, ఆగస్టు 30: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ గత రెండు రోజులుగా అనేక విషయాలపై చర్చించారని, వాటన్నింటిపైనా వారిరువురిమధ్య ఏకాభిప్రాయం పొసగినదని బ్రిటిష్ విదేశాంగశాఖ కార్యదర్శి యిక్కడ పత్రికా ప్రతినిధులతో గోష్ఠి జరుపుతూ వెల్లడించారు.

విలేకరుల ప్రశ్నలకు శ్రీ హోప్ సమాధానమిస్తూ "ఇకనుంచి ఏమి జరగాలి? అన్న విషయంపై అమెరికన్, బ్రిటన్‌లమధ్య ఒకే అభిప్రాయం కలదని అన్నారు.

శ్రీ ఐసెన్‌హోవర్, శ్రీ మాక్మిలన్, అమెరికా విదేశాంగమంత్రి శ్రీ క్రిస్టియన్ హెర్టర్, బ్రిటిష్ విదేశాంగ మంత్రి శ్రీ సెల్విన్ లాయ్ నేడు సుధీర్ఘమైన భోజనానంతరం 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

"స్వాతంత్ర్యప్రియ ప్రపంచం రక్షణగురించి, ఇందుకు బ్రిటన్, అమెరికాలు చేసిన కృషిగురించి ఐక్, మాక్మిలన్‌లు చర్చించారు" అని శ్రీ హోప్ చెప్పగా అయితే ఫ్రాన్సు, జ్యూనీలు అందుకు కృషి చెయ్యలేదా? అని ఒక విలేకరి ప్రశ్నించారు.

"స్వాతంత్ర్యప్రియ ప్రపంచం సమస్యలు గురించి ఐక్, మాక్మిలన్‌లు చర్చించారు. స్వాతంత్ర్యప్రియ రాజ్యాలు, తటస్థరాజ్యాలు అని నిర్వహించిన కృషికూడా మొత్తంపై చర్చకు వచ్చినవి" అని శ్రీ హోప్ విశదీకరించారు.

బ్రిటన్, అమెరికాల అగ్రనాయకులు లిఖితపూర్వక అన్యాక్రమ్ పాటవపరీక్షలకు సంబంధించిన సమస్యలు గురించి కూడా నేటిమధ్యాహ్నం చర్చించారు.

ఇటీవల సమాప్తమైన జెనీవా మహాసభ చర్చలను దృష్టిలో పెట్టుకొని, నిరాయుధ సమస్యలను, అణ్వాయుధాల పరీక్షల సమస్యలను జోడించి సమాలోచనలు జరిపినట్లు శ్రీ హోప్ వెల్లడించారు.

చర్చలు అతి రహస్యంగా జరిగినవట. ప్రపంచ పరిస్థితి గురించి, స్వాతంత్ర్యప్రియ ప్రపంచంపై న్యూనిస్టుల యెత్తుగడలు గురించి కూడా బ్రిటన్, అమెరికాల ముఖ్య నాయకులు చర్చించారు.

"ఐసెన్‌హోవర్ ఇప్పుడు భారతకు రావడంలేదు"

జేమ్స్ హాగెర్టీ వెల్లడి

లండన్, ఆగస్టు 30: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ఫ్రాన్సు అధ్యక్షుడు శ్రీ డీగాల్‌తో ఈ వారంలో పారిస్‌లో చర్చలు జరిపినమీదట భారతదేశం సందర్శించవచ్చునని వెలువడిన వార్తలు నిజంకావని అమెరికా అధ్యక్షుని కార్యాలయం పత్రికా సమాచారశాఖాధిపతి శ్రీ జేమ్స్ హాగర్టీ నేడు ప్రకటించారు.

అమెరికా అధ్యక్షుడు భారతదేశానికి ఆతిథ్యకాలంలో వెళ్ళి వస్తున్నట్లుగా బ్రిటిష్ పత్రికలు చేసిన ఊహాగానం పై శ్రీ హాగెర్టీ పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ ఇంకా యిలా అన్నారు:

అమెరికా అధ్యక్షుని ప్యూటన గురించి ఊహించి వేసిన సంగతులు నేనూ నేను ఈ ఉదయం పత్రికలలో చదివాను. పారిస్ తిన్నాతిభారతదేశానికి ఐసెన్‌హోవర్ వెళ్లనున్నట్లుగా అనుకున్నవి వార్త నిజంకాదని మాత్రం నాను చెప్పగలను, ఏదో ఒక సమయంలో భారతదేశం సందర్శించవలసినని తప్పకుండ వారు అధ్యక్షులు ఈ పర్యటన బహిరంగంగా ప్రకటించి వున్నారు. అది విషయాన్ని భారత ప్రధాని నెహ్రూగారికూడా ఆయన చెప్పివున్నారు ఇప్పుడు ఊహాగానం చెయ్యడం సబబు కాదనుకొంటాను.

"సోవియెట్ యూనియన్‌కు వెళ్ళవలసిన తేదీని అమెరికా అధ్యక్షులు కాని, వారి బృందంలోని వారు కాని యింకా నిర్ణయించి వుండలేదు. ఈ యాత్రగురించి ఇంకా మే మెట్టి కార్యక్రమాలు నిర్ణయించి వుండలేదు అందుచేత ఇతర దేశాల సందర్శనగురించి ఎటువంటి ఊహాగానానికి ఆస్కారం లేదు.

బంగారు లండన్ వెళ్లరట

చైనా భారతాల సరిహద్దు పరిస్థితిని ఐసెన్‌హోవర్ కు నివేదించడం కోసం ఢిల్లీలోని అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్ లండన్ వచ్చే అవకాశం కలదా? అని ఒక భారతీయ విలేఖరి ప్రశ్నించగా లేదు, ఏమీలేదు అనే నా నమ్మకం అని శ్రీ హాగెర్టీ జవాబిచ్చారు.

మద్రాసు, ఆగస్టు 29: 'సారంగి' తెలుగు మాసపత్రికను తిమ సంపాదకత్వాన ప్రచురించడానికి శ్రీ తుమ్మల పల్లి సీతారామారావు ఈవేళ మద్రాసు స్టేట్ ప్రెసిడెన్సీ మాజిస్ట్రేటువద్ద డిక్లరేషన్ దాఖలుచేశారు.

అలహాబాద్ పోలీస్ కాల్పులు

న్యాయసమీక్ష అధ్యక్షతన విచారణ సంఘం ఏర్పాటు

అలహాబాద్, ఆగస్టు 30. అలహాబాద్‌లో యీ నెల 28 వ జరిగిన పోలీసు కాల్పులను సంబంధించి ప్రశ్నలు జరిపే నిమిత్తం అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ వజీర్ భార్గవతో ఏకసభ్య విచారణ సంఘాన్ని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం నియమించింది.

ఆగస్టు 28 నాటి సంఘటనలతో బాటు, వాటికి దారితీసిన కారణాలను గురించి, వాటికి ఎవరెవరికి ఎంతెంత బాధ్యత ఉన్నదీ యీ సంఘం విచారిస్తుంది.

పోలీసుల ప్రవర్తనపై కూడా దర్యాప్తు జరుగుతుంది.

కాపలేదు

మా కార్యాలయ పార్టనర్ ఎజెంట్లు కావలెను. వివరములకు ఉచిత కార్డు వ్రాయగోరగలరు. Girson Knitting Works, Ludhiana (100)

టెండరు నోటీసు

ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధమైయున్న లైఫ్ స్టాక్ ఫారము (జంతు క్షేత్రము) నకు ముర్రా గేదెలు మార్చాలన్నవారు పరిపూర్ణం చేయుటకు సీలు వేసిన కవరులు కోరబడుతున్నవి. టెండరు కవరుపైన "ముర్రాబర్రెల పరిపూర్ణకు టెండరు" అని వ్రాసి, ఉస్మానియా విశ్వవిద్యాలయ, పశువైద్య కళాశాల ప్రిన్సిపాల్‌కు 1959 సెప్టెంబరు 12 వ తారీఖు శనివారము సాయంత్రం నాల్గుగంటలలోపుగా చేరగట్లు, టెండర్లు పంపవలయును.

రెండురూపాయలు రుసుము చెల్లించి టెండరు ఫారము, దానికి సంబంధించిన యితర విషయములు క్రింద దస్కత్తు చేసినవారి కార్యాలయము నుండి పొందవచ్చును. టెండరు ఒక జంతువునుగాని, లేక అన్ని జంతువులను పరిపూర్ణ చేయుటకుగాని పెట్టవచ్చును.

వివరములు:

1. ముర్రాజాతిదున్న-1.
2. ముర్రాజాతి బర్రెలు-6 నుండి 12 వరకు.

ఎం. అహమ్మద్ హుస్సేన్,
ప్రిన్సిపాల్.
యూనివర్సిటీ కాలేజి ఆఫ్ వెటనరీస్టులు & అనిమెల్ హస్‌బెండరీ ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్.

ఎవరో ఒకరికోసం ఎంతో కొంత పొదుపు చేయండి

గయువు డిపాజిటు పొదుపు పథకం

మీ అవసరాలకు సంపోషిస్తుంది

వివరాలు ఏ పోస్టాఫీసులోనైనా లభిస్తాయి

DA 59/142

కుటీరపరిశ్రమలపై క్రొత్త పుస్తకం

చిన్న లాభసాటి పరిశ్రమల పూర్తి వివరములు, అందుకు అవసరమైనముడిసరకులు యంత్ర పరికరాలు లభించే ప్రదేశములు. తెలుపబడియున్నవి. వెల రు. 6 పోస్టేజి రు. 1. Cottage Industry, (A.P.F 29) P. B. 1262. Delhi.

గోపాల్ పొడక్షన్సు తరఫున
యస్. పి. స్వామి
18 పరాంకుశపురంవీధి, మద్రాసు-24.

23-8-59 తేదీనాడు పై చలనచిత్ర ప్రారంభోత్సవ శుభ సమయమున విచ్చేసి మాకు శుభాకాంక్షల నందజేసిన నటీనటులకు మిత్ర బృందమునకు ఇవే మా కృతజ్ఞతాభివందనములు.

పాత్రుడుగారి 'బాలసంజీవిని' (Regd)
పిల్లల లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులను నివారించును.
డా. పిల్లా పాపయ్య పాత్రుడు & బ్రదర్సు
19, దక్షిణ మాడావీధి, మైలాపూరు, మదరాసు-4. Phone: 71354.
బ్రాంచి: 7, సారంగపాణి కోవిల తూర్పువీధి, కుంబకోణం.
అన్ని మందుల షాపులలోను దొరుకును.

క్యాడ్‌బరీస్ చాక్లెట్ మీకు ఎందుకు మంచిది?

ఎందుచేతననగా దీనిలో తాజా పాలలో నుండునట్టి శక్తి విలువయున్ను సహజమైన సంపూర్ణ నాణ్యతయున్ను, శ్రేష్ఠమైన చక్కెర మరియు పుష్టికరమైన కోకో గింజలువున్నవి.

క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్లెట్ యువకులకు ముసలివారికి ముఖ్యావసరమైన ఆహారము. ఇది చాలా రుచిగానుండును!



క్యాడ్‌బరీ అనగా శ్రేష్ఠత!

ఆకాశవాణి

బుధవారం, సెప్టెంబరు 2

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 ఎమ్. ఎస్. మహాదేవన్ 7-45 సంగీత శిక్షణ 8 ఆం. వా. 8-15 హిం. వా. 8-30 హిం. సం. పాఠం. మ॥ 12-30 కా. కార్యక్రమం 1 మహిళా సమాజం 1-30 లయవిన్యాసం: నిలయ విద్వాంసులు 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ. వా. 2.20 ఉ. పాఠశాలలకు (ఉర్దూ) 2-50 వాతావరణ సూచన, 3-45 ఉ. పాఠశాలలకు.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ఉర్దూ ప్రత్యేక కార్యక్రమం 7 తె. వా. 7-15 అదాన్ ప్రదాన్ 7-30 రేడియో వార్తావాహిని 7.40 చిరామ సంగీతం 7 45 ఎమ్. విద్యాసాగర్: గీత్ 8 నిచ్చెనలు, పాములు: (విజయవాడనుండి రిలే) 8 30 ఢిల్లీనుండి రిలే 8-50 ఎమ్. విద్యాసాగర్: గీత్ 9 ఆం. వా. 9-15 ఉ. వా. 9-30 (బొంబాయ్ నుండి రిలే) 11 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్ (బి)

(42.02 మీటర్లు)

ఉ॥ 6-30 ఎవలె 8-45 ప్రసార సమాప్తి.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 ఎవలె 2-10 వేణువు: నిలయవిద్వాంసుడు 2-20 ఎమ్. ఎస్. మహాదేవన్ 2-50 వాతావరణ సూచన, 3.45 ఎవళ 4-15 ప్రసార సమాప్తి.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎవలె 6-15 గ్రా. కార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రా. కార్యక్రమం 7-30 ఎవలె 9 ఆం. వా. 9-15 లలిత్ సంగీత్ (విజయవాడనుండి రిలే) 9-30 ఎవలె 11 వాతావరణ సూచన. ప్రసార సమాప్తి.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం, 6-35 వాద్య సంగీతం, 6.40 భక్తిరంజని: (హైదరాబాద్ నుండి రిలే), 7 తె. వా., 7-15 హైదరాబాద్ ఎవలె, 7.45 సంగీత శిక్షణ, 8 ఆం. వా., 8-15 హిం. వా.

మ॥ 12 30 కార్యక్రమం, విద్యార్థుల సంగీతవాద్యాలు సాయంత్రం, వాద్యం సంగీతం సాయం. నయలిన, 1.50 తె. వా. 3-30 శ్రోతల కోరిన పాటలు, 3-45 విద్యార్థులకు (హైదరాబాద్ నుండి రిలే), 4-15 వాతావరణ సూచన.

సా॥ 6 స్థానిక ప్రకటనలు, 6-5 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రా. కార్యక్రమం, 7 తె. వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 రేడియో వార్తావాహిని (హైదరాబాదు నుండి రిలే), 7-40 లలిత సంగీతం: 8 నిచ్చెనలు, పాములు: నాటిక, 8-30 (ఢిల్లీనుండి రిలే), 8-50 శాస్త్రీయ సంగీతం, 9 ఆం. వా., 9-15 లలిత సంగీతం, 9-30 భక్తి మార్కండేయ: హరికథ, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (ఎ)

(319.1 మీటర్లు)

ఉ॥ 6-55 మంగళగానం 7 తుది ప్యాషల్ కళ 7-10 నేటి కార్యక్రమ వివరణ 7-15 తె. వా. 7-30 ద్వారం వెంకటస్వామినాయుడు వయోలిన్.

మ॥ 12 30 మా. పాఠశాల విద్యార్థులకు (తమిళం) 1 పెణ్ణులగం (తిరుచ్చినుండి రిలే) 1.30 గానసుందరి 1.40 హిం. వా. 1-50 గీతసుందరి 2 తె. వా. 2-10 ఉ. పా. విద్యార్థులకు (తమిళం) 2-40 వాతావరణ సూచన.

సా॥ 5-30 వి. స్వర్ణ: వీణ 6 05 ప్రాంతీయ రేడియోకళ్ 6-15 గ్రామ నిగప్పిగళ్ (తిరుచ్చినుండి రిలే) 7-15 తె. వా. 7-30 కౌలాడిగళ్: తమిళ సీరియల్ కథ 7-40 కెయిది విళిక్కం 8 బి. ఎస్. లలితాబాయ్ 8-30 (ఢిల్లీ నుండి రిలే) 8-50 వాద్యసంగీతం 9 వి. పామసుందరం 9-30 వాద్యసంగీతం 9-45 ఆదర్శ పోలీసు: బ్రా 10-05 వాద్య స్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)

(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6 55 ఎవలె 7 తె. వా. 7-15 వాద్యోష్టి 7-30 ఎవలె 8 ఆం. వా.

(211.3, 31 28 మీటర్లు)

మ॥ 12 కా. కార్య. 12-30 ఎవలె 1 కదంబం 1-30 ఆం. వా. 1.40 గీతసుందరి 1-50 తె. వా. 2 మధుర గీతం 2-10 ఎవలె.

(211 3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీ. 5-50 స్థానిక ప్రకటన వాణిజ్య వా. (ఆంగ్లం) 6 ఆం. వా.

6-05 ఎవలె 6-15 కదంబం 7 తె. వా. 7-15 బృందగానం 7_30 కళా సాధనకు (తేరగా: ప్రసంగం 7.45 సంగీతమూ 8 నిచ్చెనలు పాములు: నాటిక (విజయవాడనుండి రిలే) 8-50 వి. సుబ్రహ్మణ్యం 9 ఆం. వా. 9 15 ఎవలె 9 30 శ్రోతలకోరిన పాటలు 10.30 ప్రసార సమాప్తి.

నెల్లూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

మునిసిపల్ కమిషనరువారిచే 14-9-59 తేదీన సా॥ 4 గంటల వరకు యీ క్రింది పనులకు సీలువేసిన టెండర్లు తీసికొనబడును. ప్రతి టెండరు నంట నిర్ణయించిన ధరావత్తు వెల్లించి పొందిన రసీదు జతపర్చవలెను. ఇతర వివరములు నెల్లూరు మునిసిపల్ ఇంజనీయరుగారినుండి ఆఫీసు పనిదినములలో, పని చేయు గంటలలో తెలుసుకొనవచ్చును.

వరుస నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు మొత్తం	పని పూర్తిచేయు కాలము
		రు.	రు.	
1.	ఆర్. ఆర్. మునిసిపల్ హైస్కూల్‌లలో 4 గదులు గల ఒక బ్లాకు కట్టుట	12,700/-	635/-	30-11-59
2.	కూరగాయల మార్కెట్టులో అధ్యక్షులవారివిధిపై పు దిక్కుగాపు పార్శ్వములో స్టాలు కట్టుట	10,300/-	515/-	,,
3.	కూరగాయల మార్కెట్టులో పడమటలవారివిధిపై పు పుత్తరపు పార్శ్వములో పాపు గదులుకట్టుట	14,100/-	705/-	,,
4.	పడమటలవారివిధిలో నుండు కూరగాయల మార్కెట్టుకు రిటేనింగ్ వాల్లు చేయుట	9,500/-	475/-	,,
5.	శెంకర అగ్రహారములో మెయిన్ రోడ్డు కలియుచోటనున్న శ్రీ సుబ్రహ్మణ్యం మీ ఆలయము వద్దనుండే 2 అడ్డరోడ్లను తారు రోడ్లుగా మార్చుట	6,100/-	240/-	,,
6.	ఉస్మాన్ సాహెబ్ పేటలోనుండే కోదండరామపురంవద్ద మెయిన్ రోడ్డును అడ్డరోడ్లను యెర్రగరాయిరోడ్లుగా మార్చుట	2,600/-	125/-	,,
7.	కోర్టు వారివీధిలో దర్జీవారివీధికి గుర్తుపడిన రోడ్లు వేయుట	6,500/-	120/-	,,

మునిసిపల్ ఆఫీసు
నెల్లూరు 28-8-59
కమిషనరు.

సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమా" మన దేశ సిద్ధుల సాటిలేని శక్తికి ఒక తార్కాణము.

"మెల్ వరాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠరోగ నివారణ కంకరమైన మేహ వ్యాధులకు కష్టమగువారలకు పునర్జన్మ మిచ్చు అద్భుత సంజీవి మేహరోగ నివారణ సూచన, లేవ్యాము.

డా॥ కె. టి. కృష్ణస్వామి ఆచారి & సన్సు,
5/22, మేలే మాయిల్. (P. O.) N. A. Dt. S. India.

బంగారు మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 31: శ్రీ పమిడ్రాల రాఘులు గారి దంద్రయ్య. సెండి బంగారదంవర్తకులు, సిద్ధయాంబర్ బజార్, హైదరాబాదు. ఫోన్ నెం. 48590.

1	బంగారం	124 00
2.	అతి శుద్ధమైనది	124 50
3.	వెండి	80.00
4.	వెండి 100తులాలకు	205-00
5.	చిల్లర తులం	2.08

మార్కెట్ ధరలు:

హైదరాబాదు

హైదరాబాదు, ఆగస్టు 31 (శ్రీ కె. తుర్గా పతిశ్యాస్త్రి, ఉస్మాన్ గంజ్. హైదరాబాదు.)

1	సన్నబియ్యం	68.50/77.00
2	కొత్తబియ్యం	61.50/63.00
3	అశ్వక్ బియ్యం	64 00/65.00
4	19 వంకాయ బియ్యం	62.00/64.00
5	కొట్టెబియ్యం	56/57
11	తెల్లజొన్నలు	45.25/46.50
12	దపాతిజొన్నలు	38.50/39
14	పసుపు	70/90
16	ఎర్రకంగులు చిన్నవి	47.00
17	పెసలు	45.25/50.50
18	మినుములు	51/53
20	శనగలు	42.50/43.50
22	వేల్లగు	61/68
23	మిర్చి	180/300
24	చింతపండు	120/170
25	ఉల్లిగడ్డ	19 24.00
26	గోధుమలు	85.00/88
27

కొల్లేరు తమ్మిలేరు ఎర్రకాల్వ వరదల నిరోధ కార్యక్రమం

ప్రభుత్వానికి పశ్చిమ గోదావరి ప్రముఖుల సూచనలు: ముఖ్యమంత్రి జవాబు

ఏలూరు, ఆగస్టు 30: పశ్చిమగోదావరి జిల్లాలో కొల్లేరు, తమ్మిలేరు, ఎర్రకాల్వ వరదలవల్ల అనేక కష్టనష్టాలు సంభవిస్తున్నవని. వరద నిరోధక కార్యక్రమాన్ని ప్రభుత్వం రాంటక్కే అమలు జరపాలని, సవిశేషం చేత ఈ పథకాలను ప్రభుత్వం అమలు జరపలేపండా ఉంటే, ప్రజలు అభివృద్ధి పన్ను విధించినట్లే సంతోషంగ ఇస్తారని మొన్న 27 న జిల్లా వరద నిరోధక పోరాట సంఘ సమావేశంలో పలువురు ప్రముఖులు సూచించారు.

[ఈ సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ పంజీవరెడ్డి ప్రారంభించారు. వారి ప్రారంభోపన్యాసాన్ని మొన్ననే ప్రకటించాము. దాని వివరాలు ఇప్పుడు ప్రచురిస్తున్నాం-సం]

శ్రీ మాగంటి పి తారామదాసు: తూర్పు తమ్మిలేరుగట్టు ఒక ఫర్లాంగు మేర కొట్టుకొనిపోయినందున నాటి పర్రు గ్రామంలో 2500 ఎకరాలలో పంట పూర్తిగా పోయింది. 100 ఎకరాలు ఇసుక మేట వేసింది. ఆ గట్టు బాగుచేయించి రాయి పేర్పించాలి. మేట వేసిన ప్రాంతాన్ని సరిచేసేందుకు ప్రభుత్వం ఉచితంగా యంత్రసహాయం యివ్వాలి. పంట నష్టపడిన ప్రాంతానికి రెండుపంటల సౌకర్యం యివ్వాలి. శ్రీ ఉద్దరాజు రామరాజు: వరద బాధితులకు సహాయం నిమిత్తం యింకా హెచ్చు మొత్తాలు యివ్వాలి. రాచకోళ్లను రెవెన్యూశాఖవారు పబ్లిక్ వర్క్సు శాఖవారికి అప్పగించాలి.

శ్రీమతి పి. అన్నపూర్ణమ్మ: అత్తిలి ప్రాంతంలో వరదలవలన కల్గినవస్తు నష్టాలున్నది. అక్కడ కొన్ని గ్రామములకు ఇప్పటికీ కొట్టుకొని పోవడంవల్ల ప్రజలకు రాకపోకల కష్టనష్టం ఏర్పడింది. పంటలు, రోడ్లు త్వరగా బాగుచేయాలి. మురుగుకాల్వల మరమ్మతు విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

శ్రీ కిశోరాంబ కృష్ణావతారం: వరదల వల్ల ఇండ్లు పడిపోయినవారికి ప్రస్తుతం ప్రభుత్వం నిర్ణయించినట్లు ఋణ సహాయ పరిమితిని రు 1000 నుండి కనిష్ఠం రు 8000 వరకూ హెచ్చించాలి. అనేకచోట్ల ప్రజలు తమ ఇష్టంవచ్చినట్లు కాల్వకూ, మురుగు కాల్వలకూ గండ్లుకొట్టి అవస్థపరచడం కొంత కల్గించారు.

శ్రీ మూల్పూరు రంగయ్య: పెదపాడు ప్రాంతంలో ఉన్న మురుగు కాల్వల విస్తరణకు ప్రభుత్వం సరి చేయాలి.

పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ దామరాజు వెంకట్రావు: తమ్మిలేరు గట్లు బలహీనంగా ఉన్నందువలన పట్టణానికి ప్రమాదహేతువైంది. వానిని వెంటనే హెచ్చుచేసి, వానికి రాయి పేర్పులో బలీయంచేసి పక్కన వెంటనే ప్రభుత్వం అమలుచేయాలి. పట్టణంలో వరదలవలన పాడైపోయిన రోడ్లకు మరమ్మతులు నిమిత్తం కనీసం రు 2 లక్షలు పురపాలక సంఘానికి ఇవ్వాలి. తమ్మిలేరులో ఇసుక వేలం చేయటంవలన గట్లకు కొంపం వస్తోంది. కనుక, ఈ ఇసుక అమ్మకం తగిన పర్యవేక్షణక్రింద జరిపించాలి.

శ్రీ గారపాటి చినరామకృష్ణయ్య: పంట పూర్తిగా నష్టపోయిన రైతులు వచ్చే వ్యవసాయ తిరుగుడులో భూములు బాగుచేసుకునేందుకు ప్రభుత్వం ఋణరూపంగా సహాయం చేయాలి. వారు ప్రస్తుతం ఇవ్వవలసిన అప్పు, తీసికొనవలసిన అప్పులూ 1961 లో వసూలు చేసేటట్లు ఉత్తర్వులు చేయాలి. రాచకోడు విషయం శ్రీ కనకయ్య ప్రస్తావించగా చీఫ్ ఇంజనీరు శ్రీ వెంకటకృష్ణయ్యగారు దానిని పబ్లిక్ వర్క్సుశాఖ తమ అధీనంలోనికి తీసికొని బాగు చేయిస్తుందని అన్నారు.

శ్రీ సంకు అప్పారావు: ఎర్రకాల్వకు గట్లు వేయించాలి. ముఖ్యమంత్రి పశ్చిమ గోదావరిని చిన్న చూపు చూస్తున్నారు.

శ్రీ పంబూరి శ్రీనివాసరావు: మంత్రి చెప్పిన విషయాలు, జిల్లా ప్రజలకు విశ్వాసం కల్గించేవిగా ఉన్నాయి. వారు జిల్లాలో కావలసిన పనుల విషయమై ఇంకా స్పష్టంగా తెలపాలి.

శ్రీ వీరమూడి వేని వెంకటనారాయణ: తమ్మిలేరు, బుడమేరు మొదలైనవన్నీ వరదలు రావడంవల్ల కొల్లేరు ఎన్నడూ ఎరగనంతగా నిండిపోయి అందిలో 20 అంకగ్రామాలు జలమయమై యున్నాయి. అక్కడి ప్రజలకు ఇండ్లనుండి బయటకు రావటానికికూడా పాడిసేలలేక, అనారోగ్య పరిస్థితులు ఏర్పడుతున్నాయి. కనుక వెంటనే ఆరోగ్యశాఖాధికారులనుపంపి అక్కడ అంటువ్యాధులు రాకుండా చర్య తీసికోవాలి. కొల్లేరంతా మహాజలార్ణవంవలె ఉండడం వలన ఎత్తయిన పెరటాలు లేస్తున్నాయి. అందువలన మూగజీవులే అచ్చటిప్రజలు తమ బుర్రదొలిలు, చిన్న పడవలు ఉపయోగించి శక్యము కావడంలేదు. వారికి ప్రధాన భోజనం లో రాకపోకల సౌకర్యం నిమిత్తం పెద్ద పడవలు గాని, స్టీము లాంచీలు గాని ఏర్పాటుచేయాలి. కొల్లేరు ఇంకా ఒక అడుగు పెరిగితే, ప్రజలందరు ఖాళీ చేయవలసి వస్తుంది.

శ్రీమతి పి. నిర్మలాదేవి: తమ్మిలేరు, వరదలవల్ల గట్టు కోసుకొనిపోయినవి. ఏలూరులో సమాకారపద్ధతిని ప్రభుత్వం బుజుమిచ్చి నిర్మింపచేసిన అశోకనగరంలోని గృహాలు, త్వరలో తగినచర్యతీసికోకపోతే, తమ్మిలేటి పాలుగాక తప్పదు.

శ్రీ కీర్ల బ్రహ్మయ్య, తమ్మిలేటి గట్లను బలంగా నిర్మించాలన్నారు.

శ్రీ గాదిరాజు జగన్నాథరాజు: ఉప్పులేరు వెడల్పుచేసే పథకం మందంగా కొనసాగింపవలసి వస్తుందని ముఖ్యమంత్రి తెల్పినదానికి విచారిస్తున్నాం. ఈ పథకం మరుగ్గా రెండు ప్రక్కలనుండే కొనసాగించవలసి ఉండగా ఒక ప్రక్కనుండే కొనసాగిస్తున్నారు. రెండువైపు పనిచేసేందుకు అవసరమైన భూములన్నీ, ప్రభుత్వానికి చౌకగా ఇప్పించగలనని నేనిదివరకే వాగ్దానం చేశాను. ఆ ప్రకారం చేయడానికి సిద్ధంగాఉన్నాము. ఏనాభావం చేతి వందనిరోధక పథకాలు నిలిపివేయవలసివచ్చినని ప్రభుత్వం అభిప్రాయమైతే అవిషయంలో రైతులు అభివృద్ధి పన్ను విధిస్తే సంతోషంగా ఇస్తేందుకు సంసిద్ధులుగా ఉన్నారు. అదేకాక ఋణరూపంగా ఇమ్మంటేకూడా ఇస్తారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులమైన మేము శాశ్వతి వహించేందుకు సిద్ధంగాఉన్నాం. ప్రభుత్వం మాజిల్లాను అభివృద్ధి చేయకపోతే మానె; ఉన్నస్థితియైనా పాడుకాకుండా కాపాడితేచాలు. ఎనుమదుర్రు మురుగుకాలువ గండ్లుపడినచోట చూస్తే, అక్కడ గట్టు బలహీనస్థితి వల్లనే గండిపడిందని, దీనికి కారణం గట్టు బలంగా వుండేట్లు అభివృద్ధి చేయడంలో లోపమేనని తప్పక స్పష్టమౌతుంది. కనుక ఎనమదుర్రు కాలువను "పరి" క్రింద ప్రకటిస్తే, దాని గట్టువిషయంలో తగిన అభివృద్ధి వుండి, ఈలాంటి ప్రమాదాలు జరగవలవు. రసాయనిక ఎరువుల విషయంలో మాజిల్లాకు ఈ తిరుగుడులో ప్రత్యేక కోటా ఇప్పించవలసి యున్నది. కేవలం పూడి ప్రాజెక్టు వరదగట్టు వెంటనే బాగుచేయించాలి.

శ్రీ అల్లూరి బాబ్జీదాసు: ముఖ్యమంత్రి జిల్లాను చిన్నచూపు చూస్తున్నారన్నది సత్యంకాదు. వారు ఖర్చు చేయగల సొమ్ము విషయంలో కూడా, రాష్ట్ర మంతటికీ వారికిగల బ్యాంకు గుర్తించాలి. హామీయం అనేదానిలో కూడా రాష్ట్ర ఆర్థికపరిస్థితి గమనించాలి. జిల్లాలో డెల్టాప్రాంతాలలోనే గాక మెట్టప్రాంతాలలో కూడా రైతులు చాలా దెబ్బతిన్నారు. వారివిషయం కూడా ఆలోచించాలి.

శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావు: జిల్లాలో మురుగుకాల్వలను బాగుచేసే విషయంలో అభివృద్ధి పన్ను విధించే విషయమై, శాసన సభ్యులతో ఒక సంఘంవేసి విచారించాలి.

శ్రీ భోగరాజు బుచ్చిరామయ్య: ఇప్పుడు ఖరీఫ్‌లో ఉన్న మురుగుకాలువలు చాలా సంవత్సరాల క్రింద, సాగుభూమి తక్కువగాయున్న రోజులలో త్రవ్వబడినవి. ఇటీవల సంవత్సరాలలో సాగుబడి అత్యధికంగా అభివృద్ధి చెందడంవల్ల, ప్రస్తుతం వున్న మురుగుకాల్వలలో పూడికతీయడం, గట్లు బలపర్చటంద్వారా అభివృద్ధి చేయడం చాలదు. వానిని ఇంకా 2, 3 ఫర్లాంగుల దూరం కొట్టేటలోనికి పెంచి, త్రవ్వి, గట్లు ఏర్పాటు చేయవలసి ఉంటుంది. సహకార సంఘాలవారు రైతులకిచ్చిన ఋణాలన్నీ వచ్చే జూన్ నెలకు వసూలు చేయకుండా కనీసం 1 సంవత్సరం నిలుపు చేయాలి.

శ్రీమతి ద్రోణంరాజు లక్ష్మీబాయమ్మ: కొన్ని మురుగు కాలువలు సగం వరకే వదలి వేయడంవల్ల వానిలో నీటి పారుదల సక్రమంగా లేక పొలాలు మునిగిపోతున్నాయి. అట్టివి సరి చేయాలి.

శ్రీ చింతలపాటి మూర్తిరాజు: ప్రభుత్వం బీదల నిమిత్తం ఏర్పరచిన గృహనిర్మాణ పథకాలు వరద వల్ల దెబ్బతిన్న ప్రాంతంలో అమలుచేయాలి. వానిలో కేంద్ర ప్రభుత్వం ఏర్పరచిన పథకంక్రింద వెయ్యి రూపాయిలలో నిర్మించిన గృహాలు చాలావరకు వరదలలో పడిపోయాయి. వేయి రూపాయలలో ఇల్లు నిర్మించడం సాధ్యం కాకుండుటకు ఆ పథకాన్ని సవరించవలసి వుంటుంది.

శ్రీ వాచు వెంకట్రామయ్య కూడా మాట్లాడారు.

చర్చ అనంతరం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి సమాధానమిస్తూ ఈ క్రింది విషయాలు తెలిపారు.

పెదలకే సహాయం: ముఖ్యమంత్రి వివరణ

"వరద బాధితుల సహాయం విషయంలో ప్రభుత్వం బీదప్రజలకు మాత్రమే సహాయపడగలదు. వేయి రూపాయలను మించి ఋణం అవసరమైన వ్యక్తి, సహకార గృహనిర్మాణ సంఘాల ద్వారాగాని, ఇతర విధాలుగా గాని, అప్పు సంపాదించుకోవచ్చు. ఈజిల్లాకు రసాయనిక ఎరువుల విషయంలో ప్రత్యేక కోటా పంపవలసినదిగా వ్యవసాయశాఖ డైరెక్టరుకు ఇప్పటికే తాత్కాలికంగా ఇచ్చాము. కొల్లేటిప్రజల రాకపోకలు, లేక వారిని సురక్షితస్థానాలకు చేర్చేందుకు అవసరమైతే ప్రత్యేక పడవలు ప్రభుత్వం సమకూర్చుతుంది.

"ఇక ఇసుకలో నిర్మించిన ప్రధాన వరదనిరోధక పథకాల విషయంలో పన్ను ఏదైనా హామీ ఇవ్వవలసిందిగా ప్రభుత్వాలు కోరారు. ఈ పథకాలకు కావలసినది ఏ కొన్ని లక్షలో అయితే, అలాంటి వాగ్దానమేదైనా చేయడానికి ప్రయత్నించే వాడిని. కాని, వీనికి రెండుకోట్ల రూపాయలు కావాలి. ఈ విషయంలో ఆంధ్ర ప్రభుత్వం, కేంద్రంలోని ఆంధ్ర శాసనసభ్యులు, మంత్రివర్గంలోని వారూ, అందరిమూ ఏకకంఠంతో కేంద్రాన్ని అర్థిస్తున్నాము. వారేదైనా వాగ్దానంచేస్తేనే నేను మీకు చెప్తగల్గుతాను. మన పథకాలు అన్నీ లాభకరమైన పథకాలే, దానిమీద పెట్టుబడికి 100 కి 6 కన్నా హెచ్చు ఆదాయం వస్తుంది. పాశ్చాత్య దేశాలలో ఏకంపెనియైనా వీటి నిర్మాణానికి పూనుకుంటే దానికి లాభకరంగానే ఉంటుంది. ఈ పరిస్థితుల్లో, మీ పథకాలలో దేని విషయమైనా, నేను హామీ యివ్వాలంటే, యింకో పథకాన్ని దేనినో రద్దు చేయవలసి ఉంటుంది. అది వాంఛనీయమనదికాదని మీకు అంగీకరిస్తారు. ఈ విషయంలో 6 నెలలు ఇంకా ఓపికపట్టి, కేంద్రప్రభుత్వం వారేమి చేస్తారో చూస్తాను. తరువాతి వరద నిరోధక పథకంగా కోకపోతే, నీటిపారుదల పథకంగానో, ఎర్రవిధంగానో, మన రాష్ట్ర ప్రణాళికలో చేర్చి, అమలు జరపడానికి ప్రయత్నిస్తాం. ఈ విషయంలోకూడా మీనాన్నల (తూర్పు, పశ్చిమ గోదావరులు, కృష్ణా, గుంటూర్లు)జిల్లాల ప్రతినిధులతోనూ సంప్రతించవలసి ఉంది. ఏలూరు పురపాలక సంఘం వారు కోరినవిషయంలో కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది."

క్రీడారంగం

హైద్రాబాద్‌లో బడ్డింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలు

వచ్చేనెల 25 నుంచి మొదలు: విదేశాల నుంచికూడా ఆటగాళ్లు వచ్చే అవకాశం

హైదరాబాద్, ఆగస్టు 30: సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7 వరకు యిక్కడ జరుగనున్న రాజస్థాన్ క్లబ్ గోల్డ్ మెడల్ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో, భారతదేశంలోను, విదేశాల్లోనుగల అగ్రశ్రేణి బాడ్మింటన్ ఆటగాళ్లు పాల్గొంటారని తెలుస్తున్నది.

ఈ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్, డెన్మార్క్, సులేగూ, తాయిలాండ్, ఇండోనేషియాలు ఆటగాళ్లకు ఆహ్వానాలు పంపించింది.

జాతీయ ఛాంపియన్ ఎంపూన్ లేకర్‌తోపాటు, టి. యన్. నేట్, సియోరాస్, షేకీలాంటి భారతీయ ఆటగాళ్ళు ఫారిలాండ్ కాప్స్ (డెన్మార్క్) లాంటి విదేశీ ఛాంపియన్లు యీ టోర్నమెంటులో పాల్గొంటారని భావిస్తున్నారు.

అమెరికా, ఆస్ట్రేలియాలు సమఉజ్జీలు

లావర్‌పై ఓల్మెడో గెలుపు: డేవిస్‌కప్ టెన్నిస్

న్యూయార్క్, ఆగస్టు 30: డేవిస్ కప్ ఛాలెంజ్ రౌండ్‌లో అమెరికా, ఆస్ట్రేలియాలు, చెరి రెండు పోటీలలోను విజయం సాధించి సమఉజ్జీలైనారు. అలెక్స్ ఒల్మెడో (అమెరికా) రాల్ లావర్ (ఆస్ట్రేలియా)ను 9-7, 4-6, 10-8, 12-10 స్కోరుతో ఓడించాడు. పిరిఆట మూడు గంటల పైచిలుకు నడిచింది. ఇప్పుడిక నీల్ ఫ్రేజర్ (ఆస్ట్రేలియా) బారీమాకేలను యా జరుగవలసిఉన్న పైనల్ సింగిల్స్‌పై యీ కప్పు అదృష్టం ఆధారపడిఉంది.

* * *

వార్సా, ఆగస్టు 30: అంతర్జాతీయ పోకర్ పోటీలో నేడు రుమేనియా 5-2 గోలులతో పోలెండ్‌ను గడించింది.

* * *

కలకత్తా, ఆగస్టు 28: కలకత్తా సీనియర్ డివిజన్ ఫుట్‌బాల్ లీగ్ పోటీలు నేడు ముగిసినవి. ఈ పోటీలలో 15 జట్లు 210 ఆటలు ఆడినవి. భారత పోకర్ చరిత్రలో ఏ పోటీలకు యిన్ని ఆటలు జరిగిఉండలేదు.

ఈ పోటీల్లో 1958 ఛాంపియన్లు అయిన తూర్పు రైల్వే నాలుగవ స్థానానికి పోయింది. రెండుసార్లు విజేతలైన తరువాత మోహన్ బగన్ జట్టు మళ్ళీ లీగ్ మర్యాదలను యిప్పుడు అందుకున్నది. వీరికి 28 ఆటలలో 48 పాయింట్లు లభించాయి.

ఈ సీజన్‌లో అగ్రశ్రేణి ఆటగాడుగా వ్యక్తిగత గౌరవం, అప్పల రాజుకు దక్కింది. బి. యన్. రైల్వేలో సెంటర్ ఫార్వర్డుగా ఆడి ఇతడు 4 గోలులు సాధించాడు. ఇతని తరువాతి, బలరాం (తూర్పు బెంగాల్) 28 గోలులు కొట్టి వ్యక్తియుడుగా వచ్చాడు.

* * *

హాంకాంగ్, ఆగస్టు 30: చైనా ఈతగాడు మూషియాంగ్ సియుంగ్, నేడు పెకింగులో 100 మీటర్ల ఫ్రీస్టైల్‌కును ఒక నిముషము 11.3 సెకండ్లలో యీదు ప్రపంచరికార్డును అధిగమించాడని నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

విశాఖ రేవు కార్మికుల సమ్మె విరమణ

విశాఖపట్టణం, ఆగస్టు 28: విశాఖపట్టణం రేవులో సమ్మెచేస్తున్న 600 మంది కార్మికులూ సమ్మెవిరమణ చేశారు. కార్మికులలో ఏ యే తరగతులు సమసరించి సమావేశాలను ఇచ్చే సంగతి ఆలోచిస్తామని షిప్పర్సు వాగ్దానంచేశారు. (స్వ. వి.)

ఓలస చిత్రశాఖ
భారత ప్రభుత్వము
ఆకాశవాణి
సాంస్కృతిక, వార్తా విశేషములను
డాకు మంటరీ ఫీచరులద్వారా
పిల్లల థియేటరు
(మాంట్ గోడ్)
నందు ఆగస్టు 31; సెప్టెంబరు 1, 2, 3
తేదీలయందు ప్రదర్శింతురు.
వేళ: సా॥ 6 గంటలు.
ప్రవేశరుసుము రు. 0 25 న॥పై॥
DA-59/188

భారత సర్వేక్షణ

స్టేషనరీ ఆఫీసు, కలకత్తా.

1960-61 ఆర్థికరకముల సంవత్సరములో యీ క్రిందివివరించినపోర్సులు కొనదల్లుచేయుటకున్నూ, కొనితములు, యితర స్టేషనరీ సామగ్రి క్లియరెన్సు మరియు హాండ్లింగు పనులకున్నూ భారత అన్యక్షుని తరపున చీఫ్ కంట్రోలర్ ఆఫ్ ప్రింటింగు అండ్ స్టేషనరీవారిచే సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. 29-8-59 తేదీగల ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో టెండరుల వివరములు, స్టేషనరీ ఆఫీసులో టెండరుఫారములు అన్నకమునకు లభింపగల తేదీలు, టెండర్లు దాఖలు చెసికొనవలసిన తేదీలు, వివరముగా తెలుపబడియున్నవి. ఈ జర్నల్ కాపీ 1 టికి రు 1/- వంతున కొల్లించి (i) ది మేనేజరు ఆఫ్ పబ్లికేషన్సు, సివిల్ లైన్సు, ఢిల్లీ (ii) గవర్నమెంటు ఆఫ్ ఇండియా బుక్కు డిపో, 8, హేస్టింగ్స్ వీధి, కలకత్తా (ఆ ప్రాంతంవారు మాత్రం) (iii) కితాబ్ మహాల్ క్వీన్స్‌వే, న్యూఢిల్లీ (ఆ ప్రాంతంవారుమాత్రం) వార్తనుండి పొందవచ్చును. కంట్రోలర్ ఆఫ్ స్టేషనరీ, నెం-8, చర్చిలేన్, కలకత్తావారిచే ఇండియన్ ట్రేడ్ జర్నల్‌లో ఆయా టెండర్లు దాఖలుచేసికొన నిర్ణయించి ప్రకటించిన తేదీనాడు మ॥ 12 గంటల వరకు టెండర్లను దాఖలు చేసికొనబడును. ఇతర వివరములు కొనవలసినవారు వీరికి వ్రాసి తెలిసికొనవచ్చును.

1. సిరాలు, నీలింగుమైనవుబగ్గిరాలు.
2. కార్బన్ పేపరు, టి. డబ్ల్యు రిబ్బనులు, సెక్ సిల్ పేపరు, ఫెర్రో ప్రూసియేట్ పేపరు.
3. ప్రింటింగు సిరాలు, కలర్ కాంపోజిటర్.
4. ప్రింటింగు ప్రెస్ స్టోర్సు, అనగా కోయిన్స్, రిగ్ లెట్స్ వగైరా.
5. రైల్వే టికెట్ ప్రింటింగ్ ప్రెస్.
6. స్టేషనరీస్టోర్సు - ముఖ్యంగా ఇండియాలో తయారైన పెన్సిల్సు, పెన్ హోల్డర్లు, నిబ్బులు, గాజుసామగ్రి, కొయ్య స్టేషనరీ, పిన్నులు, బుక్ బైండింగు సుద్ద, టాగులు, బ్రషులు, రబ్బరుజర్లు వగైరా.
7. ప్యాకింగ్ కేసులు, చేల్ బోర్డులు
8. తయారుచేసిన స్టేషనరీ అనగా కవర్లు ఖాళీ పుస్తకములు వగైరా.
9. కైప్ మెటల్సు.
10. హెలియో కైప్ అమోనియా డ్రై ప్రాసెస్ సెన్సిటైజ్‌డ్ పేపరు.
11. డాబో పేపరు, ట్రేసింగ్ క్లాత్.
12. ఎందుగడ్డ, అంపపు పొట్టు.
13. ఇండియా రబ్బరుపేడీ.
14. సెన్సిల్ సకు పరిరక్షణ ద్రవము.
15. రైల్వే టికెట్లు.
16. రబ్బరుస్టాంపులు.
17. మానోకైప్ పేపరు స్పూల్సు.
18. కలనుజా లేక అటువంటి లూజ్ లీఫ్ బైండర్లు.
19. పేపరు, స్టేషనరీ సామగ్రి క్లియరెన్సు, హాండిలింగుపని. DA-958(5)

పిల్లల బల్లుల కొక గమనిక!
పసిపిల్లలు అల్లరి చేయకుండా ఉంటారా? అంత మాత్రాన పిల్లల్ని రాళ్లతూ రోళ్లకూ కట్టుకుంటారా? నెమ్మదిగా నచ్చజెప్పు కోవాలి!
రాజ్యం పిక్చర్సు
కృష్ణలీలలు
చూడండి!
PRASADS
నవయుగ

ఏ జీవితాంతస్తు కైనా ప్రసిద్ధయినవి
శ్రేష్ఠత, నేత, మన్నిక, వివిధరకములు, ధర, పీటిని బట్టి ఏమర్చుంశే, స్టాండర్డ్ మిల్స్ పాప్లిన్‌లు అన్ని అంతస్తులకు సంతృప్తికరమైనవి. అని త్రికిద్ధ తరగతులుందు ఈ పేరు రాశా ప్రసిద్ధయినవని.
STANDARD
స్టాండర్డ్ మిల్స్ పాప్లిన్‌లు
తెల్లవి, రంగువి.
షర్టింగ్ • లాంగ్ క్లాత్ • టైలరింగ్ గుడ్డ • పెన్సిల్ అడ్డకములు
క్రేప్, రంగువి, అడ్డకపువి • నూరుగు గుడ్డ • బుక్ బైండింగ్ గుడ్డ
ది స్టాండర్డ్ మిల్స్ కంపెనీ లి.
న్యూ పర్బుదేవి రోడ్, బొంబాయి-28
SISTA'S-SM-19-TEL

చేనేత వస్త్రాలకు రంగులు రసాయనాలు సరఫరా

టెక్స్‌టైల్ కమిషనర్ హామీ: పరిశ్రమకు రక్షణ కావాలని రాష్ట్రసంఘం విజ్ఞప్తి

మంగళగిరి, ఆగస్టు 28: చేనేత సహకార సంఘాలలో చేసిన పారిశ్రామికుల కంటె సహకార సంఘాలకే ప్రాముఖ్యం. ప్రోత్సాహం ఇవ్వడం జరుగుతుందని భారతి ప్రభుత్వ వస్త్రాల కమిషనరు శ్రీ డి. యస్. జోషి నేడు స్పష్టం చేశారు. రంగులు, రసాయనాలు దిగుమతికి భారతి ప్రభుత్వం రు 15 కోట్లు కేటాయించిందని, వీటిని రాష్ట్ర "ఎపెక్స్" సంఘాల ద్వారా సహకార సంఘాలకు, విడిగావున్న చేనేత పారిశ్రామికులకు అందజేయడం జరుగుతుందని వివరించారు.

కృష్ణా, గుంటూరు జిల్లాల చేనేత సహకార సంఘాల ప్రతినిధుల సమావేశం నేడు జరిగింది. శ్రీ దామోదరం సంతారావు అధ్యక్షతతో వహించారు.

అధ్యక్షులు మాట్లాడుతూ ప్రయివేటు, సహకార రంగాలలో చేనేత వస్త్రాలు విడుదల కొక భాగాన నిల్వ ఉండిపోతున్నందుకు ఆందోళన వెలిబుచ్చారు. లక్షుదల మార్కాలు చూపి, చేనేతవారికి నిరంతరం పని చూపాలని ప్రభుత్వాన్ని కోరారు. తృతీయ ప్రణాళికలో మిల్లు, చేనేత, పవర్ మగ్గాల, ద్వారా ఉత్పత్తి అయ్యే వస్త్రాల్లో సమయమై ఒక సమిష్టి కార్యక్రమం రూపొందించాలని, చేనేతకు ఇంకా ఎక్కువ రక్షణ నివ్వాలని సూచించారు. శ్రీ ప్రకాశం కోటయ్య ప్రసంగిస్తూ చేనేత కిచ్చిన రక్షణను మిల్లులు భగ్నపరుస్తున్నవన్నారు. రంగు దీరెలు ఉత్పత్తి చేయరాదని నిషేధించినా ఉత్పత్తిచేస్తూనే వున్నవని, ఎగుమతికి ఉద్దేశించిన పరుకు దేశంలో అమ్మకానికి విడుదల చేస్తున్నవని చెప్పారు. మిల్లు వస్త్రాలపై ఎక్సయిజు సుంకాల తగ్గింపు, అమ్మకం పన్ను రద్దువలన చేనేత పరిశ్రమ దెబ్బ తింటున్నదన్నారు.

రాష్ట్ర చేనేత శ్రామిక సంఘం విజ్ఞాపన

ఆంధ్రరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘం ఒక వినతిపత్రాన్ని శ్రీ జోషీకి సమర్పించారు. అందులో ఇలా కోర్కొన్నారు.

"మా సంఘానికి గత్సరంలో 694 ప్రాథమిక సంఘాలున్నాయి. సభ్యత్వం 170 వేలు. ఈ సంఘం అధీన ప్రాంతాలలో ఇంకా సంఘ సభ్యులు కాని పారిశ్రామికుల సంఖ్య సుమారు 160 వేలుంటుంది."

"ఈ సంఘం వెలకు రు 6 లక్షల విలువగల వస్త్రాలను అమ్మతున్నది. సుమారు రు13 లక్షల విలువగల నూలును పంపిణీ చేస్తున్నది."

"మేం సాగిస్తున్న కార్యకలాపాలు, మా అవసరాలు దృష్ట్యా కొన్ని ముఖ్యమైన కోరికలు కోరదలిచాం. అవి: ఆంధ్రప్రదేశ్‌కు వెస్సు నిధిలో నిర్ణయించిన వాటా పరిమితి పెంచాలి. ఆ పరిమితి దాటాక వేరే రిబేటు ఇవ్వాలి. చేనేతకు వీరెలు, ధోవతులు పూర్తిగా ప్రత్యేకించాలి. నూలు రవాణా ఛార్జీలకు గాను సహకార సంఘాలకయినా సబ్సిడీలు మంజూరుచేసి, రాష్ట్రాల లోనూ, అంతర్రాష్ట్రీయ లావాదేవీల లోను అమ్మకం పన్ను రద్దుచేయాలి. ఎపెక్స్ సంఘాలకు రంగులు, రసాయనాలు, పన్నులూ, విరుగుతి వేసుకొనేందుకు అనుమతు లివ్వాలి. దిగుమతి చేసుకునేందుకు తగు పెట్టుబడి నిమిత్తం వెస్సునిధినుంచి ఎపెక్స్ సంఘాలకు ఋణా లివ్వాలి. చేనేత సహకార సంఘాలకు పెట్టుబడి లిచ్చేందుకుగాను ప్రత్యేకంగా సహకార కేంద్రబ్యాంకు నొకదానిని ప్రారంభించాలి. అభిల భారతి చేనేత సంస్థలో మా సంఘం అధ్యక్షునికి సభ్యత్వ మిచ్చి ప్రాతినిధ్య మివ్వాలి. మగ్గాల, విడిభాగాల, కొనుగోలు, పరిఫరానిమిత్తం గ్రాంటు లివ్వాలి. క్రయ విక్రయ పథకాలకు గాను నాలుగేండ్లపాటు మంజూరు చేసిన సాలీనా గ్రాంటు ఇంకా కొనసాగించాలి. వెస్సు నిధి క్రింద ఏర్పాటయిన విక్రయ శాలలో ఫలానా మొత్తం సరుకు అమ్మడు కావాలన్న నిబంధనలు రద్దు గావాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమకు కావలసిన వస్త్రాలను చేనేత సహకార సంఘాలనుంచి కొనాలి. కేండ్లరు పిలవకూడదు. సంఘ సభ్యులనుంచి ప్రతినెలా కొంత మొత్తం వసూలుచేసి, దానికి వెస్సు నిధినుంచి కొంతకలిపి, ప్రావిడెంటు నిధి వంటిది ఏర్పాటు చేయడం అవసరం. రిజర్వు బ్యాంకు ఇచ్చే అప్పులపై చెల్లించే వడ్డీని వెస్సు నిధినుంచి తీసి సబ్సిడీగా ఇవ్వాలి. సహకార నూలు మిల్లులకు ప్రారంభిదశలో ఆర్థిక సహాయం చేయాలి. చేనేత వస్త్రాకు విదేశీ మార్కెట్లు కల్పించాలి. కార్యాలయ భవనాలు, గోదాములు, ప్రదర్శనశాలలు, మొదలయిన వాటి నిర్మాణానికి గాను అయ్యే ఖర్చులో పెద్ద ప్రాథమిక సంఘాలకు, ఎపెక్స్ సంఘాలకు, సగం అప్పుగా, సగం గ్రాంటుగా ఇవ్వాలి. రిజర్వు బ్యాంకు నుంచి ఋణాలు పొందలేక పోయిన ప్రాథమిక సంఘాలకు వెస్సు నిధినుంచి తీసి ఋణా లివ్వాలి. ఆంధ్ర సహకార నూలు మిల్లులో మరో 7500 కదురులు అమర్చడానికి అనుమతించాలి."

వినతిపత్రానికి శ్రీ డి. యస్. జోషీ సమాధానమిస్తూ రిబేటు రద్దు సమస్య పరిశీలిస్తామని, అన్ని రాష్ట్రాలకు ఒకే విధానం నిర్ణయించే విషయం ఆలోచిస్తామని హామీ నిచ్చారు. మా సరుకు వీధుల ఋణాలతోపాటు బ్యాంకులు నడవగలని సూచించారు. ఎగుమతుల అభివృద్ధిసంస్థ పనితీరు యాన్ని సహకార సంఘాలు, మాస్టరు వీవర్లు పొందాలని చెప్పారు.

మత్స్య పారిశ్రామిక సంఘాలకు తోడ్పాటు

హైదరాబాదు, ఆగస్టు 28: మత్స్య పారిశ్రామిక సహకారసంఘాలు ఆడిట్ నిధికి డబ్బు చెల్లించవలసిన అవసరం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మినహాయింపు సౌకర్యం కలిగించింది.

మద్రాసు సహకార సంఘాల చట్టాన్ని అనుసరించి, అన్ని సహకార సంస్థలు, తమ నికరలాభాలనుంచి ఆడిట్ నిధికి డబ్బు చెల్లించాలి.

చట్టంలో 60 వ సెక్షన్ క్రిందిలభింపజేసిన ఈసౌకర్యం, 1958-59 సంవత్సరంలో ఈ సంఘాలు సంపాదించిన లాభాలకు వర్తిస్తుంది.

నాణ్యమైనవి కొంటే లాభిస్తుంది —
ఫిలిప్స్ బల్బుల్లను కొంటే రెండువిధాల లాభిస్తుంది
ఏమంటే:
* మన్నిక—ఒక ఫిలిప్స్ బల్బ్ రెండుమూడు ఇతర వాటికంటే మించి మన్నుతుంది.
* డబ్బు మిగుల్తుంది: ఫ్లోరెసెంటు లాంపు దాని తక్కువ కరెంటులో పూర్తి వెలుగును యిచ్చేలా చేస్తుంది.
* లాంపుకు 40 వాట్లు గ్యారంటీగా అందేలా చేస్తుంది
* ఫ్లోరెసెంటు లాంపు ఎక్కువకాలం నమ్మకంగా పని చేసేలా తోడ్పడుతుంది.
* పనిచేస